LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,257 | పేజీలు -12 | సోమవారం - 12 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-


## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి..



### ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు

ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన

శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ

నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటీషన్లపై ప్రత్యేక విచారణ

2లో

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

తక్కువ కోట్ చేసిన వారిని తప్పించి, ఎక్కువ ధరకు పనులు అప్పగించారని విమర్శ

- ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగాయని, ప్రభుత్వానికి రూ. 600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆరోపణ
- టెండర్ల ప్రక్రియపై కాగ్ ఆడిట్, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారు



హైదరాబాద్: రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు-2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, మిగతా 2 లో



2లో

## ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..: రామచందర్‌రావుకు పొన్నం సవాల్

- ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా..
- రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయి
- 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు
- ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు

## ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాబోయే 8 నెలలు కీలకం



- ఈ 8 నెలల్లో ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి
- సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కొండామంటే విద్యుత్ లభించడం లేదు.. పొదుపుగా వాడుకోవాలి
- రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం ఉంది
- చేతికొచ్చిన పంటలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలి
- పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

2లో



2లో

## ఇంద్రకీలాద్రిపై దసరా శోభ.. బాలాత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు

తొలిరోజు బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు

పది రోజుల పాటు పది అలంకారాల్లో భక్తులకు కనువిందు చేయనున్న దుర్గమ్మ

## పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్

పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవో జారీ

- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని స్పష్టీకరణ
- మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు
- సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసిన సర్కార్
- డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నూతన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఈ జీవోలో స్పష్టంగా పేర్కొంది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మిగతా 2 లో

## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా.. తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్

చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం

- జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
- పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం



ఢిల్లీ: చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా మిగతా 2 లో



2లో

## సీఎంకు ఉరవకొండ అభివృద్ధి నివేదిక.. ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన

- ఉరవకొండ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించిన మంత్రి పయ్యావుల
- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలతో పుస్తకం రూపకల్పన
- అభివృద్ధి పనులపై ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన
- గత ప్రభుత్వ విధ్వంసం, తమ ప్రభుత్వ వికాసం మధ్య తేడా చెప్పాలన్న చంద్రబాబు

## అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి: సీఎం చంద్రబాబు



2లో

- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు
- అధర్మంపై ధర్మం గెలిచిన పండుగ దసరా అని వ్యాఖ్య
- ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష
- రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.



2లో

## రియాద్ విమానాశ్రయంపై భీకర దాడి.. 12 మంది మృతి, 300 మందికి పైగా గాయాలు

గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమం

దాడికి హౌతీ రెబల్స్ కారణమని సౌదీ కూటమి ఆరోపణ

ఇది యుద్ధ నేరమని, ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక

మృతుల్లో అమెరికా పౌరుడు కూడా ఉన్నట్లు ధ్రువీకరించిన యూఎస్

## నిరసనలు ఆపొద్దు.. నేనున్నా.. యువతకు రాహుల్ గాంధీ పిలుపు

రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడి

అరెస్టులు చేసినా వెనక్కి తగ్గేది లేదని కేంద్రానికి సవాల్

ఢిల్లీలో నిరసనకారుల అరెస్టుల నేపథ్యంలో ఘాటు వ్యాఖ్యలు




ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువత తమ నిరసనలను కొనసాగించాలని, వారికి ప్రతిపక్షం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని ఓడించి, మిగతా 2 లో

# సంపాదకీయం

## రోజూ ఈ 5 పనులు చేయండి..
## జీవితం మరింత ఆనందంగా మారుతుంది!

జీవితంలో ఏదైనా గొప్ప విజయం సాధించినప్పుడే ఆనందం కలుగుతుందని అనుకుంటాం. ఏదైనా ప్రత్యేకమైన రోజు వస్తేనే మనసుకు ఉత్సాహం వస్తుందని భావిస్తాం. కానీ రోజూ మనం చేసే చిన్నచిన్న పనుల్లోనూ ఆనందాన్ని వెతుక్కోవచ్చు. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు కొన్ని అలవాట్లను పాటిస్తే మనసుకు ప్రశాంతత లభిస్తుంది. రోజంతా జరిగిన విషయాలను హాయిగా ఆస్వాదించగలుగుతాం. మరి, రోజువారీ జీవితాన్ని మరింత అర్థవంతంగా మార్చే ఆ ఐదు చిన్న అలవాట్లు ఏంటో తెలుసుకుందాం.

నిద్రలేవగానే ఫోన్ తీసుకుని మెసేజ్‌లు, వార్తలు, సోషల్ మీడియా చూడటం చాలామందికి అలవాటు. అలా కాకుండా ఉదయం కొన్ని నిమిషాలు మీకోసం కేటాయించండి. కిటికీ తెరిచి బయట వాతావరణాన్ని చూడండి. ప్రశాంతంగా కూర్చోండి. ఇష్టమైతే చిన్న ప్రార్థన చేసుకోండి లేదా నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ ఉండండి. రోజు ప్రారంభంలోనే ఇతరుల సందేశాలు, పనుల గురించి ఆలోచించకుండా కాసేపు మీ మనసుకు విశ్రాంతి ఇవ్వండి. ఈ చిన్న మార్పు రోజంతా ప్రశాంతంగా ఉండేందుకు తోడ్పడుతుంది.

రోజంతా పని, ఇంటి బాధ్యతలతో అలసిపోతుంటాం. ఆ సమయంలో సాయంత్రం ఒక దీపం వెలిగించడం మంచి అలవాటుగా మారుతుంది. చాలామందికి ఇది ఆధ్యాత్మిక ఆచారం. మరికొందరికి రోజంతా ఎదురైన ఒత్తిడి నుంచి కాసేపు బయటపడే అవకాశంగా ఉపయోగపడుతుంది. దీపం వెలిగించినప్పుడు ఆ రోజు ఎదురైన ఇబ్బందులు, పని ఒత్తిడిని కాసేపు పక్కన పెట్టండి. జరిగిన విషయాలన్నింటినీ మనసులో పెట్టుకుని రాత్రి వరకు బాధపడకుండా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఆకలిగా ఉన్నప్పుడు భోజనం ముందు కూర్చోగానే తినడం మొదలుపెడతాం. కానీ మొదటి ముద్ద తినే ముందు కొన్ని క్షణాలు ఆగండి. ఆ భోజనం తయారు చేసిన వ్యక్తిని గుర్తు చేసుకోండి. మనకు ఆహారం అందేందుకు కష్టపడిన రైతులు, ఇతరుల శ్రమను తలుచుకోండి. లేదంటే మనకు తినడానికి ఆహారం ఉన్నందుకు మనసులోనే కృతజ్ఞత చెప్పుకోండి. ఇది చిన్న విషయంలా అనిపించినా, మనం చేసే పనుల విలువను గుర్తించేందుకు సహాయపడుతుంది. రోజూ యాంత్రికంగా చేసే పనుల్లోనూ ఆనందాన్ని గుర్తించగలుగుతాం. నడక అంటే వ్యాయామం చేయడం లేదా ఫోన్‌లో పాటలు, వీడియోలు వినడం మాత్రమే కాదు. అప్పుడప్పుడు ఫోన్‌ను పక్కన పెట్టి బయట నడవండి. ఆకాశం, చెట్లు, చుట్టూ ఉన్న మనుషులు, వారి మాటలు, రోడ్డుపై వినిపించే చిన్న శబ్దాలను గమనించండి. రోజూ చూసే పరిసరాలనే కొత్తగా గమనించే అవకాశం లభిస్తుంది. మనసును ప్రశాంతంగా ఉంచేందుకు ప్రత్యేకంగా ధ్యానం చేయాల్సిన అవసరం లేదు. మనం ఉన్న చోటును, చుట్టూ జరిగే విషయాలను శ్రద్ధగా గమనించినా చాలు. ప్రతి రాత్రి పడుకునే ముందు ఆ రోజు జరిగిన మంచి విషయాన్ని గుర్తు చేసుకోండి. ఎవరైనా ప్రేమగా మాట్లాడి ఉండొచ్చు, రుచికరమైన భోజనం చేసి ఉండొచ్చు. చాలా రోజులుగా వాయిదా వేస్తున్న పనిని పూర్తి చేసి ఉండొచ్చు. లేదంటే కాసేపు ప్రశాంతంగా గడిపి ఉండొచ్చు. రోజంతా గొప్పగా గడవకపోయినా, గుర్తుంచుకోదగిన మంచి విషయం ఒక్కటైనా ఉంటుంది. దాన్ని గుర్తు చేసుకుంటూ నిద్రపోవడం వల్ల రోజును సానుకూలంగా ముగించే అలవాటు పెరుగుతుంది.

చిన్న అలవాట్లలోనే అసలైన ఆనందం!

ఈ ఐదు పనుల కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సిన అవసరం లేదు. పెద్ద మార్పులు చేసుకోవాల్సిన పని లేదు. ఉదయం ఫోన్‌కు దూరంగా ఉండటం, సాయంత్రం దీపం వెలిగించడం, భోజనానికి కృతజ్ఞత చెప్పడం, ఫోన్ లేకుండా నడవడం, రాత్రి ఓ మంచి విషయాన్ని గుర్తు చేసుకోవడం.. ఇవన్నీ సులభంగా అలవాటు చేసుకోవచ్చు. ఈ చిన్న పనులు ఒక్కరోజులోనే జీవితాన్ని మార్చేయకపోవచ్చు. కానీ మన చుట్టూ ఇప్పటికే ఉన్న మంచి విషయాలను గుర్తించడం నేర్పుతాయి. ప్రతి రోజును మరింత ప్రశాంతంగా, ఆనందంగా గడిపేందుకు దోహదపడతాయి.

## ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..:
## రామచందర్‌రావుకు పొన్నం సవాల్

హైదరాబాద్: ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తానని.. తేదీ, సమయం చెప్పాలని సవాల్ విసిరారు. 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయన్నారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని.. అంతేగానీ ఓటు కోసం కొట్లాడేవారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.

## వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం: పవన్ కల్యాణ్

అమరావతి: "వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తున్నాం. ఏ పార్టీ ఐతేనేం కాదు, వ్యవస్థలు బలంగా, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరుగుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాం" అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో "అడవితల్లి బాట 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నట్లు వివరించారు. ఈ గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజావసరాలు తీర్చాల్సిన వందల కోట్ల రూపాయల నిధులను పార్టీ రంగులు వేయడానికి, వాటిని తొలగించడానికి దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అదే నిధులతో ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి ఉండవచ్చన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలోనూ రోడ్లపైకి వచ్చి పోరాడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను మరువలేమని అన్నారు. వారి త్యాగాలను గుర్తించి, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన కార్యకర్తలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, కొండలను తొలిచి, రాక్ కటింగ్ వంటి పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తాము నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను స్థానిక ప్రజలే పర్యవేక్షించాలని కోరారు. ఏదైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఉద్యానవనాల అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, మొబైల్ కనెక్టివిటీ వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. అటవీ అనుమతుల విషయంలోనూ చొరవ తీసుకుని సెల్ టవర్లు, రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరిన పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అధికార అహంకారంతో ప్రజలను భయపెట్టే రోజులు పోయాయని, తప్పును ప్రశ్నించే ధైర్యంతో పాటు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

## తిరుమల శ్రీవారి దసరా బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్ ఇదిగో!

తిరుపతి: తిరుమల పుణ్యక్షేత్రం మరో ఉత్సవానికి సిద్ధమైంది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. అధికమాసం రావడం వల్ల ఈ ఏడాది స్వామివారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భాద్రపద మాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగియగా, దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. అక్టోబరు 11న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సాధారణంగా చాంద్రమానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధికమాసం వస్తుంది. ఇలా వచ్చినప్పుడు కన్యామాసంలో (భాద్రపదం) వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆశ్వయుజ మాసంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం తిరుమల సంప్రదాయం. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలో వీటికి ధ్వజారోహణం, ధ్వజావరోహణం వంటి ఘట్టాలు ఉండవు. అంకురార్పణతో నేరుగా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాల్లో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఎదురుచూసే గరుడ వాహన సేవ అక్టోబరు 16న జరగనుంది. అలాగే, అక్టోబరు 17న పుష్పక విమానం, 19న స్వర్ణరథం ఊరేగింపు, 20న చక్రస్నానం ఘట్టాలు వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం వాహన సేవలు 8 గంటల నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 గంటల నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు విశేషంగా నిర్వహిస్తారు.

**నవరాత్రి బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్:**

అక్టోబరు 11: అంకురార్పణ (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు), అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 13: చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 14: సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 16: మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6.30 గంటలకు), అక్టోబరు 17: హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 19: స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 20: చక్రస్నానం (ఉదయం 6 గంటలకు). అక్టోబరు 20వ తేదీన ఉదయం 6 గంటలకు శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం మహోత్సవంతో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు శ్రీవారు వివిధ వాహనాలపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేయనున్నారు.

# ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాబోయే 8 నెలలు కీలకం

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభ పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులపై జూబ్లీహిల్స్ నివాసంలోఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినోతో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉండటంతో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగు నీరు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్య విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సమస్యలను ఎదుర్కొనడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

రాబోయే 8 నెలలు కీలకం

ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాబోయే 8 నెలలు కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ 8 నెలల్లో ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని, పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతోపాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు వేసిన పంటల పరిస్థితులను అంచనావేసి పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

తీవ్ర విద్యుత్ సంక్షోభం..

రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం ఉందని సీఎం తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుయినా చేసేందుకు సిద్ధంగా ఉన్నా, మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదన్నారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. వీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సూచించారు. అదనపు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అవసరమైతే అఖిలపక్షం ఏర్పాటు చేసే అంశాన్ని మంత్రుల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దసరా తరువాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాను ఎప్పటికప్పుడు సీఎంఓ ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం (అక్టోబరు 11) ప్రారంభమవుతున్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేడు ప్రారంభమవుతున్న శరన్నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆరాధించడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి" అని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని చంద్రబాబు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో దసరా పండుగకు, శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను ఆయన తన మాటల్లో గుర్తుచేశారు.

## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా..
## తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్

ఢిల్లీ: చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి–వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కలిసి ప్రారంభించారు. పోరూర్ బైపాస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు నేతలు జెండా ఊపి తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. అనంతరం కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కారిడార్ 4లో భాగంగా సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో ఈ కొత్త మార్గాన్ని నిర్మించారు. 15 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో మొత్తం 11 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. ముఖ్యంగా, కొన్నిచోట్ల డబుల్ డెక్కర్ సెక్షన్‌ను నిర్మించడం ఈ మార్గం ప్రత్యేకత. అంతేకాకుండా భవిష్యత్తులో డ్రైవర్ అవసరం లేకుండానే రైళ్లను నడపేందుకు వీలుగా ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రైళ్ల రాకపోకలలో కచ్చితత్వాన్ని, భద్రతను పెంచుతుంది. ఈ కొత్త మెట్రో కారిడార్ అందుబాటులోకి రావడంతో చెన్నై పశ్చిమ శివారు ప్రాంతాలైన పూనమల్లి వంటి ఏరియాల నుంచి వడపళని వంటి నగర కేంద్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది. రోజూ ప్రయాణించే వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ మార్గంలో ప్రయాణికుల కోసం సాధారణ సర్వీసులను కూడా ప్రారంభించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ కొత్త మెట్రో లైన్ చెన్నై నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి..
## ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు..
## కీలక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నూతన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఈ జీవోలో స్పష్టంగా పేర్కొంది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో ఎంఎస్ నంబర్–251ను విడుదల చేశారు. రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' విధానాన్ని ప్రభుత్వం కచ్చితంగా పాటించింది. దీని కోసం గతంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డేటా ఆధారంగా పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభాను గుర్తించి, వారి రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఈ రిజర్వేషన్లను కేటాయించినట్లు ప్రభుత్వం వివరించింది. రిజర్వేషన్ల కేటాయింపులో మొదట ఎస్టీలకు, ఆ తర్వాత ఎస్సీలకు, చివరగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు వర్తింపజేయనున్నారు. 2021లో అమలు చేసిన రిజర్వేషన్ సర్కిల్‌ను ఆధారంగా తీసుకుని తదుపరి రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించారు. అయితే, పునర్విభజన జరిగిన వార్డులలో మాత్రం రిజర్వేషన్ల సైకిల్ కొత్తగా ప్రారంభమవుతుందని జీవోలో పేర్కొన్నారు. గతంలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోను హైకోర్టు నిలిపివేసిన నేపథ్యంలో, న్యాయపరమైన చిక్కులు లేకుండా తాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

## సీఎంకు ఉరవకొండ అభివృద్ధి నివేదిక..
## ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన

అమరావతి: ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని సీఎంకు అందజేశారు. నియోజకవర్గ ప్రోగ్రెస్ కార్డు తరహాలో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. ఉరవకొండకు తాగునీటి సరఫరా, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు, కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన భవనాల మంజూరు వంటి పనుల వివరాలను ఇందులో పొందుపరిచినట్లు సీఎంకు వివరించారు. ఈ నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మంత్రి పయ్యావులను అభినందించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయడంతో పాటు, వాటి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వికాసానికి మధ్య తేడాను ప్రజలకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్యేలందరూ ఇలాంటి నివేదికలు, ప్రోగ్రెస్ కార్డులను ప్రజల ముందు ఉంచాలని అభిప్రాయపడ్డారు. తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు, లిఫ్ట్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసి సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఇంద్రకీలాద్రిపై దసరా శోభ..
## బాలాత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు పది రోజుల పాటు కనకదుర్గమ్మ పది రకాల విశేష అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన నేడు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులను అనుగ్రహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలంకార ప్రాముఖ్యత విషయానికి వస్తే.. పండితుల ప్రకారం, బాలాత్రిపుర సుందరి దేవి అత్యంత శక్తివంతమైన దేవత. శ్రీచక్రంలోని ప్రథమ ఆవరణలో ఈమె కొలువై ఉంటుంది. బాల మంత్రాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. విద్యా ఉపాసకులకు ప్రప్రథమంగా ఈ మంత్రాన్నే ఉపదేశిస్తారు. బాలాత్రిపుర సుందరి అనుగ్రహం లభిస్తే మహాత్రిపుర సుందరి దేవి కటాక్షం సులభంగా సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థలకు అధిదేవత కాబట్టే ఆమెను 'త్రిపుర' అని పిలుస్తారు. ఈ మూడు స్థితుల్లో మనలోనే ఉంటూ విశ్వాన్ని పరిపాలిస్తుందని భక్తుల నమ్మకం. శరన్నవరాత్రుల్లో బాలాత్రిపుర సుందరి దేవి దర్శనం సంపూర్ణ ఫలదాయకమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

## నిరసనలు ఆపొద్దు.. నేనున్నా..
## యువతకు రాహుల్ గాంధీ పిలుపు

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువత తమ నిరసనలను కొనసాగించాలని, వారికి ప్రతిపక్షం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని ఓడించి, దానిని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో శనివారం జరిగిన "ఛాత్రోం కీ గూంజ్" విద్యార్థి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్‌ఎస్‌ఎస్‌ను పిరికిపందలుగా అభివర్ణించిన రాహుల్.. దశాబ్ద కాలంగా వారితో పోరాడుతున్నందున వారి తీరు తనకు బాగా తెలుసన్నారు. హోంమంత్రి అమిత్ షా, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లను ఈ కథలో "విలన్లు" అంటూ ఘాటుగా విమర్శించారు. తమ పోరాటంతో వారికి అందుబాటులో ఉన్న అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. "మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎంతమంది పోలీసులను మోహరించినా, ప్రతిపక్ష నేతలను, యువతను అరెస్టు చేసినా తాము భయపడబోమని సవాల్ విసిరారు. ఈ మేరకు తన వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'ఖాతాలో పంచుకున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రదర్శనకు అనుమతి లేదని, 3,000 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే, నిరసనకారులకు తన పార్టీ అండగా నిలుస్తుందని రాహుల్ స్పష్టం చేశారు.

## రియాద్ విమానాశ్రయంపై భీకర దాడి..
## 12 మంది మృతి, 300 మందికి పైగా గాయాలు

ఢిల్లీ: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన భీకర దాడిలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 309 మంది గాయపడ్డారు. యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్ ఈ దాడికి పాల్పడినట్లు సౌదీ నేతృత్వంలోని సైనిక కూటమి ఆరోపించింది. ఈ ఘటనతో విమానాశ్రయంలో కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశారు. సౌదీ పౌర విమానయాన అథారిటీ వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో నలుగురు సౌదీ పౌరులు, ఇద్దరు బంగ్లాదేశీయులు ఉన్నారు. వీరితో పాటు అమెరికా, జోర్డాన్, పాలస్తీనా, సిరియా, సూడాన్, ఈజిప్టు దేశాలకు చెందిన ఒక్కొక్కరు చొప్పున మరణించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. దాడి జరిగిన వెంటనే డజనుకు పైగా అంబులెన్సులు విమానాశ్రయానికి చేరుకున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. టెర్మినల్‌లోని గేట్ 401 వద్ద దాడి జరగడం చూశానని, ప్రయాణికులు భయంతో పరుగులు తీశారని ఓ ప్రత్యక్ష సాక్షి వివరించారు. ఈ దాడిని సౌదీ సైనిక కూటమి 'పూర్తిస్థాయి యుద్ధ నేరం'గా అభివర్ణించింది. ప్రయాణికులు, విమానాశ్రయ సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్నారని, దీనికి తగిన రీతిలో స్పందించి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఈ దాడిలో ఒక అమెరికా పౌరుడు మరణించినట్లు యూఎస్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ధ్రువీకరించారు. సౌదీపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కువైట్ ఎయిర్‌వేస్ సహా పలు గల్ఫ్ విమానయాన సంస్థలు రియాద్‌కు తమ సర్వీసులను రద్దు చేశాయి. రియాద్‌కు రావాల్సిన అన్ని విమానాలను రద్దు చేయడం లేదా ఇతర ప్రాంతాలకు మళ్లించడం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సౌదీ అరేబియాలోని విమానాశ్రయాలపై హౌతీల దాడులు పెరిగాయి. శనివారం దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో కూడా ఒక ప్రొజెక్టైల్ పడింది. అక్టోబర్ 6, 7 తేదీల్లో జరిగిన దాడుల్లో ముగ్గురు మరణించారు. యెమెన్ అంతర్యుద్ధంలో సౌదీ అరేబియా జోక్యం చేసుకోవడం వల్లే తాము దాడులు చేస్తున్నామని హౌతీలు చెబుతున్నారు. 2022లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కావడంతో యెమెన్‌లో మళ్లీ ఘర్షణలు తీవ్రమయ్యాయి. దీంతో సౌదీపై హౌతీలు క్షిపణి, డ్రోన్ దాడులను ఉద్ధృతం చేశారు.

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి
## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్: రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు–2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్–167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, తమకు అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని కేటీఆర్ తన లేఖలో ఆరోపించారు. తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసిన వారిని అనర్హులుగా ప్రకటించి, అంచనా వ్యయం కంటే ఎక్కువ ధరకు పనులు కేటాయించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, కేవలం ఐదు పని దినాల్లోనే అంటే అక్టోబర్ 8 నాటికి టెక్నికల్ ఎవాల్యుయేషన్, అర్హతల పరిశీలన, ఫైనాన్షియల్ బిడ్ల ప్రారంభం, పనుల కేటాయింపు పూర్తి చేయడంపై కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత భారీ ప్రాజెక్టుకు సంబంధించిన 13 బిడ్లను ఇంత తక్కువ సమయంలో ఎలా ప్రాసెస్ చేశారని ప్రశ్నించారు.

ప్యాకేజీ–II పనులను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికంగా రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ప్యాకేజీ–II బీవీఎస్‌ఆర్‌కు, ప్యాకేజీ–III జీకేసీకి అప్పగించారని తన లేఖలో పేర్కొన్నారు. అంచనా వ్యయాలు, కోట్ చేసిన ధరలు, బిడ్డర్ల అనర్హతకు గల నిర్దిష్ట కారణాలు, తుది కాంట్రాక్ట్ విలువలు, టెక్నికల్ ఎవాల్యుయేషన్ నివేదికలతో సహా అన్ని రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లలో హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ కేటాయించిన రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ప్రత్యేక ఆడిట్ జరిపించాలని, టెండర్ల ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కేటీఆర్ కోరారు. కేటీఆర్ రాసిన ఈ లేఖతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కాంట్రాక్టులలో పారదర్శకతపై రాజకీయ చర్చ మరింత తీవ్రమైంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# బతుకమ్మ సందర్భంగా 50 నిరుపేద కుటుంబాలకు చీరలు, దుస్తుల పంపిణీ....



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సందర్భంగా ఆయుష్ స్టూడెంట్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 నిరుపేద కుటుంబాలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు.ఫౌండేషన్ ఫౌండర్ జి. రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని, ముందు ముందు ఇంకా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ౘాశ్ఖీ సభ్యులు భాను ముదిరాజ్, స్వరూప్, శ్రీనివాస్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్ లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించిన.....




**సత్తుపల్లి : లోకల్ గైడ్:** మున్సిపాలిటీలో - మున్సిపల్ ఆఫీస్ ఎదురుగ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు , సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్, ప్రభుత్వ అధికారులు,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, పసుమర్తి చందర్ రావు, నిర్వాహకులు రిటైర్డ్ పద్మారావు, పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు,ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు...

# ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని గెలిపించిన ఆర్టీసీ కార్మికులకు అభినందనలు

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం సుదీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ (ఈ యు. ఎన్ఎంయూ టీఎంయూ) కూటమిని గెలిపించిన ఆర్టీసీ కార్మికులకు సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందనలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఎంప్లాయిస్ యూనియన్ కూటమిపై కార్మికులు మరోసారి తమ విశ్వాసాన్ని చాటుకున్నారని ఆయన పేర్కొన్నారు.ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీ అద్దె సంఘాలకు మద్దతు ఇచ్చి తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆర్టీసీ కార్మికులు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెప్పారని నెల్లికంటి సత్యం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే సంఘాలకే కార్మికులు మద్దతుగా నిలుస్తారని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపించాయని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల సాధన కోసం ఎంప్లాయిస్ యూనియన్ కూటమి గతంలో అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే సంఘాలకు కార్మికుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ విజయం స్పష్టం చేసిందన్నారు.ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతూ వారి హక్కుల సాధనకు కృషి చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ కూటమికి ఆయన సూచించారు. కూటమి విజయానికి కృషి చేసిన కార్మికులందరికీ మరోసారి అభినందనలు తెలిపారు.

# ఎల్ నినో ప్రభావం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్



**బోనకలు, అక్టోబర్,11: లోకల్ గైడ్:**విద్యుత్ గ్రిడ్ పై పడుతున్న అదనపు భారం. ఆదుకుంటున్న మోడల్ సోలార్ బోనకల్ మండలంలోని సోలార్ విద్యుత్ ఉత్పత్తి. ఇప్పటికే మండలంలో, రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి లబ్ధిదారుల గృహాల పైకప్పు పై స్థాపించినటువంటి 3250(2ఖఔ ఒక్కరికి) సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ద్వారా, రోజుకు 6.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బోనకల్ మండల గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఉత్పత్తిదారులై విద్యుత్ గ్రిడ్ పై భారం తగ్గిస్తున్నారు. వారి సొంత అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్తును సంస్థకు అందించి నెలవారి ఆర్థికంగా ఆదాయం కూడా పొందుతున్నారు. అదనంగా విద్యుత్ సరఫరా చేసే వారికి నేరుగా నెలవారీ డబ్బులు వారి ఖాతాలోకి ఎప్పటికప్పుడు జమ చేయడం జరుగుతుంది. సౌర విద్యుత్తు స్వచ్ఛమైనది కావడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడదు, వాడకం వద్దే వినియోగం ఉండటం వల్ల విద్యుత్ సంస్థలు, అదనంగా లైన్లు ట్రాన్స్ఫార్మర్లను స్థాపించిన అవసరం లేదు మరియు సరఫరా నష్టాలు కూడా ఉండవు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉచిత సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం వాతావరణానికి మేలు చేయడమే కాక సంస్థకు ఆర్థిక వారం తగ్గతుంది మరియు సంబంధిత గృహస్థులకు ఆదాయం చేకూరుతుందనీ, అందరికీ ప్రయోజనీయకారిగా ఉంటుందని ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు.

# జీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టీసీ ఎన్నికల్లో జాలిగం రాకేష్‌కు ఘన విజయం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాకేష్, డిపో సిబ్బంది






**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టీసీ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన జాలిగం రాకేష్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆర్టీసీ డిపో సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఎన్నికల విజయాన్ని తెలియజేశారు.ఎన్నికల్లో విజయం సాధించిన జాలిగం రాకేష్‌తో పాటు డిపో సిబ్బందిని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

# అమెరికాసామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

యుద్ధాలతో మానవాళికి అపార నష్టం..

శాంతితోనే ప్రపంచ ప్రగతి.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..

ఏఐపీఎస్ఓ జిల్లా 4వ మహాసభలో పిలుపు




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. యుద్ధాల వల్ల మానవాళికి తీరని నష్టం వాటిల్లుతోందని, ప్రపంచ శాంతి సాధన కోసం ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో నిర్వహించిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) జిల్లా 4వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వ్యక్తుల ఆలోచనల నుంచే శాంతి లేదా యుద్ధం ప్రారంభమవుతుందని నెల్లికంటి సత్యం అన్నారు. చెడు ఆలోచనలు సమాజంలో విభజనలకు దారితీస్తాయని, సామ్రాజ్యవాద విస్తరణ కాంక్షతో అమెరికా వంటి దేశాలు చిన్న దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తమ వ్యాపార ప్రయోజనాల కోసం కొన్ని ఐరోపా దేశాలు సైతం అమెరికా విధానాలకు మద్దతు పలుకుతున్నాయని అన్నారు. యుద్ధాల కారణంగా ఇరాక్, ఇరాన్ తదితర దేశాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహారం, నిత్యావసర వస్తువుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సామ్రాజ్యవాదం నశించాలని, సామ్యవాదం వర్ధిల్లాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. సమాజంలో చోటుచేసుకునే పరిణామాలపై ప్రజలు మౌనంగా ఉండకుండా స్పందించాలని, అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తాలని సూచించారు.ఏఐపీఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్. మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు ప్రపంచ శాంతి ఆవశ్యకతను తెలియజేస్తున్నాయని అన్నారు. ఒకవైపు రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, మరోవైపు మధ్యప్రాచ్య దేశాల్లో కొనసాగుతున్న ఘర్షణలు మానవాళిని ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. యుద్ధాల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు అనేక కుటుంబాలు నిరాశ్రయులవుతున్నాయని, అభివృద్ధి చెందిన నగరాలు సైతం శిథిలాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం ఎవరికీ మేలు చేయదని, మానవాళికి అపారమైన నష్టాన్ని మాత్రమే మిగులుస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యుద్ధాల ప్రభావం ఆయా దేశాలకే పరిమితం కావడం లేదని, భారతదేశ ఆర్థిక వ్యవస్థపైనా పడుతోందని వివరించారు. పెట్రోల్, గ్యాస్‌తోపాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏఐపీఎస్ఓ దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులను ఏకం చేస్తూ ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో శాంతిని కోరుకునే ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి 4వ జిల్లా మహాసభ నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. మహాసభకు శాంతి సంఘం జిల్లా అధ్యక్ష వర్గం అనంతుల శంకరయ్య, కట్ట వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, శాంతి సంఘం రాష్ట్ర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సమత,జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య,పర్యావరణ పరిరక్షణ వేత్త శ్యామల నాగసేనారెడ్డి,మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు పసల శౌరయ్య, మైనారిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఏ. ఖాన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చలం రంగారావు, సీనియర్ నాయకులు నేతి యాదగిరి, బుక్క ఈశ్వరయ్య, కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, షరీఫుద్దీన్,కస్తాల వెంకన్న, తెలగమల దశరథ,బి. సప్న,ఇమాబిన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కరువు సవాళ్లు.. ప్రభుత్వానికి అగ్నిపరీక్ష!

వర్షాభావంతో రబీ సాగుకు సవాళ్లు.. తాగునీరు, పశుగ్రాసం, గ్రామీణ ఉపాధిపై ప్రభావం పడకుండా ముందస్తు కార్యాచరణ ఏది? రైతుకు ఆచరణాత్మక భరోసా కల్పించడమే కీలకం




తెలంగాణలో వర్షపాతం లోటు వ్యవసాయ రంగానికి సవాలుగా మారుతోంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే తక్కువ వర్షాలు నమోదవుతున్న నేపథ్యంలో రబీ సాగు ప్రణాళిక, నీటి లభ్యత, రైతుల పెట్టుబడుల భద్రతపై ఆందోళనలు నెలకొంటున్నాయి. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరా, పశుసంవర్ధక రంగం, గ్రామీణ ఉపాధిపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకునే ముందస్తు చర్యలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, రైతులకు అందించే సహాయమే కీలకం కానున్నాయి. తెలంగాణలో సాధారణం కంటే సుమారు 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు, రాష్ట్రంలోని 612 మండలాల్లో 235 మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వ సమీక్షలకు సంబంధించిన వివరాలు వెల్లడించాయి. అయితే ఈ గణాంకాలను సంబంధిత అధికారిక నివేదికతో సరిపోల్చి, వాటి కాలపరిమితిని స్పష్టంగా పేర్కొనడం అవసరం. రాష్ట్ర సగటు వర్షపాతం ఆధారంగా అన్ని జిల్లాల్లో ఒకే పరిస్థితి ఉందని నిర్ధారించలేం. మండలాల వారీ వర్షపాతం, పంటల పరిస్థితి, నీటి వనరుల లభ్యత ఆధారంగానే వాస్తవ ప్రభావాన్ని అంచనా వేయాలి.

### పంటల పరిస్థితిపై సమగ్ర అంచనా అవసరం

తెలంగాణలో అనేక ప్రాంతాల్లో వ్యవసాయం వర్షాలు, చెరువులు, బోర్లు, ప్రాజెక్టుల నీటిపై ఆధారపడి సాగుతుంది. వర్షపాతం తగ్గితే నేలలో తేమ తగ్గడం, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం, సాగునీటి అవసరాలు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులకు పంట దిగుబడిపై అనిశ్చితి ఏర్పడవచ్చు. వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటల పరిస్థితిని ప్రాంతాలవారీగా పరిశీలించాలి. ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగులో ఉంది? పంట ఏ దశలో ఉంది? నీటి కొరత వల్ల నష్టం జరిగే ప్రమాదం ఎంత? అనే వివరాలను వ్యవసాయ శాఖ సేకరించాలి. నష్టాలు జరిగినట్లు నిర్ధారణకు రాకముందే రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయని ప్రకటించడం సరికాదు. అదే సమయంలో ప్రమాద సూచనలు కనిపించే ప్రాంతాల్లో ముందస్తు చర్యలను ఆలస్యం చేయకూడదు.

### రబీ సాగుకు స్పష్టమైన ప్రణాళిక ఏది?

వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఎదురయ్యే ప్రధాన ప్రశ్న రబీలో ఏ పంట సాగు చేయాలన్నది. నీటి లభ్యత పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పంటల ఎంపికను శాస్త్రీయ సలహాల ఆధారంగా నిర్ణయించుకోవాలి. అవసరమైన చోట తక్కువ నీటితో సాగు చేయగల అనుకూల పంటలపై వ్యవసాయ నిపుణులు మార్గదర్శనం చేయాలి.అయితే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించడం మాత్రమే సరిపోదు. విత్తనాల లభ్యత, సాగు ఖర్చు, మార్కెట్ డిమాండ్, గిట్టుబాటు ధర, కొనుగోలు సదుపాయాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. పంట మార్చుకున్న రైతుకు ఆదాయం తగ్గే ప్రమాదం ఉంటే దాన్ని తగ్గించేందుకు తగిన సహాయక చర్యలు అవసరం. వ్యవసాయ సలహాలను మార్కెట్ మద్దతుతో అనుసంధానించినప్పుడే పంట మార్పు ప్రయోజనకరంగా ఉంటుంది.

### తాగునీటి సరఫరాపై ముందస్తు చర్యలు

వర్షపాతం లోటు దీర్ఘకాలం కొనసాగితే స్థానిక నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో బావులు, బోర్లు, చెరువుల నీటి నిల్వలను పర్యవేక్షించాలి. మిషన్ భగీరథ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడకుండా నీటి వనరులు, పంపిణీ వ్యవస్థలను సమీక్షించాలి.నీటి కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు సిద్ధం చేయాలి. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, అత్యవసర నీటి వనరుల వినియోగంపై ప్రణాళిక రూపొందించాలి. సమస్య తీవ్రత పెరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రజలకు ఎక్కువ ఉపశమనం కలిగిస్తుంది.

### పశుసంపద, గ్రామీణ ఉపాధికి రక్షణ

కరువు ప్రభావం వ్యవసాయంతోనే ముగియదు. పచ్చిమేత లభ్యత తగ్గడం, పశువులకు నీటి కొరత ఏర్పడడం పశుపోషకుల ఆదాయంపై ప్రభావం చూపవచ్చు. మేత నిల్వలు, పశువైద్య సేవలు, నీటి సదుపాయాల పరిస్థితిని అధికారులు సమీక్షించాలి. వ్యవసాయ పనులు తగ్గడం లేదా పంట ఆదాయం పడిపోవడం వల్ల గ్రామీణ కూలీల ఉపాధిపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. ఉపాధి హామీ పనుల అమలును సమీక్షించి, పని కోరే అర్హులైన కుటుంబాలకు నిబంధనల ప్రకారం ఉపాధి అందేలా చూడాలి. వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, పశుసంవర్ధక రంగాలను విడివిడిగా కాకుండా పరస్పరం అనుసంధానమైన అంశాలుగా ప్రభుత్వం పరిగణించాలి.

### ప్రభుత్వానికి ఐదు కీలక బాధ్యతలు

1. వాస్తవ పరిస్థితుల గుర్తింపు: మండలాల వారీ వర్షపాతం, పంటల విస్తీర్ణం, నేలలో తేమ, భూగర్భ జలాల స్థాయిపై తాజా వివరాలు విడుదల చేయాలి. 2. రైతులకు సాగు మార్గదర్శకత్వం: నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ సాగు, పెట్టుబడి నిర్వహణపై శాస్త్రీయ సలహాలు అందించాలి. 3. నీటి వనరుల సమర్థ నిర్వహణ: తాగునీరు, సాగునీటి అవసరాలను సమన్వయంతో అంచనా వేసి ప్రాధాన్య క్రమాన్ని నిర్ణయించాలి. 4. ఆర్థిక భరోసా: పంట నష్టం నిర్ధారణ, అర్హతల ప్రకారం బీమా క్లెయిమ్‌లు, అందుబాటులో ఉన్న పరిహారం, ఇతర సహాయ పథకాల అమలుపై స్పష్టత ఇవ్వాలి. 5. పారదర్శక పర్యవేక్షణ: తీసుకున్న నిర్ణయాలు, అమలు గడువులు, రైతులకు అందిన ప్రయోజనాలపై క్రమం తప్పకుండా నివేదికలు విడుదల చేయాలి.

### కేబినెట్ సమీక్ష.. నిర్ణయాల అమలే ముఖ్యం

వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై చర్చించేందుకు అక్టోబర్ 12న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనున్నట్లు అక్టోబర్ 10న ప్రచురితమైన వార్త పేర్కొంది. ఈ నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, విద్యుత్ అవసరాలపై సమగ్ర సమీక్షకు ప్రాధాన్యం ఉంది. అయితే సమావేశంలో తీసుకునే నిర్ణయాలను ముందుగానే ఊహించి రాయడం సరికాదు. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత నిర్ణయాలు, బాధ్యతలు, అమలు గడువులను స్పష్టంగా నమోదు చేయాలి. సమీక్ష నిర్వహించడమే కాకుండా, దాని ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో ప్రజలకు తెలియజేయడం కూడా ప్రభుత్వ బాధ్యత.

### ప్రకటనల కంటే ప్రజలకు అందే ప్రయోజనమే ముఖ్యం

కరువు వంటి పరిస్థితుల్లో రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతిపక్షాలు, ప్రజాప్రతినిధులు ప్రభావిత ప్రాంతాల సమస్యలను ఆధారాలతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి. అధికారులు, వ్యవసాయ నిపుణులు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. వర్షపాతం లోటు ఎంత ఉంది అనే ప్రశ్నతో పాటు, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఏ చర్యలు తీసుకున్నారు? రైతులకు ఎలాంటి సలహాలు అందాయి? నీటి కొరతను ఎదుర్కొనే గ్రామాలను గుర్తించారా? అర్హులకు సహాయం ఎప్పటిలోగా అందుతుంది? అనే ప్రశ్నలకూ సమాధానాలు రావాలి. వర్షం ప్రకృతి చేతిలో ఉండవచ్చు. కానీ వర్షాభావం వల్ల రైతు నష్టపోకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వ బాధ్యత. రైతు పెట్టుబడిని కాపాడటం, ప్రజలకు తాగునీటి భరోసా కల్పించడం, పశుసంపదను సంరక్షించడం, గ్రామీణ ఉపాధిని నిలబెట్టడం సమగ్ర కార్యాచరణలో భాగం కావాలి. కరువు ప్రభావాన్ని తగ్గించడంలో ప్రభుత్వ సంసిద్ధత, పారదర్శకత, అమలు సామర్థ్యమే అసలైన పరీక్ష.

వనం రామకృష్ణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి

అక్రమ అరెస్టులు ఖండించండి సిపిఎం.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేస్తున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశండిమాండ్ చేశారు.ఆదివారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద బండ సెంటర్లో నల్లజెండాలతో ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర జరుగుతున్న ధర్నాకు వెళ్తున్న సిపిఎం నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల విధానంలో ఎస్ ఐ ఆర్ విధానం తీసుకువచ్చి సుమారు దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారని సామాన్యులు దళితులు మైనారిటీల ఓట్లు ఎక్కువగా తొలగింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తాత తండ్రుల పుట్టిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలంటే ఎలా అని సాంకేతిక కారణాలతో పేర్లు తప్పులున్న నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని ఢిల్లీ జంతర్మంతర్ లో అనేక ప్రజా సంఘాలు సిజేఎస్ మరియు సిపిఎం ఇతర ప్రజా సంఘాలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్బంధంగా అక్రమంగా అరెస్టులు చేస్తూ బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం జరుగుతుందని ప్రజలు మోడీ పాలనకు చెమర గీతం పాడాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ అవుట రవీందర్ అద్దంకి నరసింహ సలివౌజు సైదాచారి, గంజి రాజేష్ మన్నె శంకరయ్య గడగోజు శ్రీనివాస చారి తెలకపల్లి శ్రీనివాస్ చింతకాయల సంతోష్ పాక పరమేష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత్--జపాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలి

తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సైబర్ గార్డెన్స్‌లో ఆదివారం హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్--2026 కార్యక్రమాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.హైదరాబాద్--జపాన్‌లోని మియోషి నగరాల మధ్య సిస్టర్ సిటీ భాగస్వామ్యం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం జపాన్ సంస్కృతి, కళలు, సాంకేతికత, సంప్రదాయాలను ప్రతిబింబించే స్టాళ్లను సందర్శించారు. జపాన్ ప్రతినిధులతో ముచ్చటించి, ప్రదర్శనల విశేషాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " భారతదేశం, జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్, మియోషి నగరాల మధ్య ఏర్పడిన సిస్టర్ సిటీ భాగస్వామ్యం 20 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు.ఇలాంటి అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు విద్య, సాంకేతికత, పరిశ్రమలు, పర్యాటకం, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి దోహదపడతాయని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం, క్రమశిక్షణ, పారిశ్రామిక అభివృద్ధిలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం కూడా ఐటీ, ఫార్మా, పరిశ్రమలు, ఆవిష్కరణల రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు.తెలంగాణ, జపాన్ మధ్య విద్యా, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఏర్పడాలని ఆకాంక్షించారు.భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహాషి, మియోషి నగర డిప్యూటీ మేయర్ తెరువో యమజాకి, జపాన్‌కు చెందిన ఇతర ప్రముఖ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

## శ్రీ దుర్గామాత ఆగమన యాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి రమేష్ నాయక్




**లోకల్ గైడ్ అక్టోబర్ 11 మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని స్వస్థలమైనటువంటి 4వ వార్డు గాంధీ పురంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ వారి శరణు నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ దుర్గామాత ఆగమన యాత్ర భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించగా, ఈ వేడుకలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు దుర్గామాత ఆరాధనలో అంతర్లీనంగా ఉన్న శక్తి, ధైర్యం, ధర్మం, మహిళా సాధికారత వంటి విలువలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భక్తి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని, సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జ్యోతి రమేష్ నాయక్ గారు ఈ ఆగమన యాత్రలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, దుర్గామాత మాల స్వీకరించిన భక్తులు, మహిళా మణులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు...

## ఈనెల 13న మెగా వైద్య శిబిరం

గుండె, మధుమేహం, రక్తపోటు, కంటి పరీక్షలు

పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**లోకల్ గైడ్ ఆమనగల్లుఅక్టోబర్ 11:నాగర్ కర్నూల్ జిల్లా :** వంగూరు మండలం మాచనోనిపల్లి గ్రామంలో ఈనెల 13న సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, ప్రజా సంబంధాల అధికారి పాషా తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెల్ల గీతాంజలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉచితంగా వివిధ వైద్య పరీక్షలు ఈ మెగా వైద్య శిబిరంలో గుండె పరీక్షలు, మధుమేహ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పాషా తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మాచనోనిపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పాషా కోరారు.

## అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రేగడి మద్దికుంట అల్లిపురం గ్రామాలలో కమిటీ వేయడం



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 10 (లోకల్ గైడ్) :** అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రేగడి మద్దికుంట అల్లిపురం గ్రామాలలో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ యాదవ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టావేనా సది యాదవ్ సుల్తానాబాద్ మండల్ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు అర్కుటి ఫకీర్ యాదవ్ పోలవేణి నరేష్ యాదవ్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లంగి సదయ్య ఉప అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ అట్ల కనకయ్య మారం మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి మారం రమేష్ కోశాధికారిగా కాల్వ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు బద్ది రమేష్ నల్లంగి ఎల్లయ్య వేల్పుల కుమార్ మారం రాజయ్య ఆవుల రమేష్ ఆవుల శ్రీనివాస్ సంకరి కుమారస్వామి ఆవుల తిరుపతి ఆవుల సతీష్ లను ఏనుకోబడినారు.

## ఈ నెల 14,15 తేదీల్లో రెగ్యులర్ కోటా, 16 వ తేదీన ప్రత్యేక కోటా అగ్రికల్చర్ బీ ఎస్సీ సీట్లకి కౌన్సిలింగ్- రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సిహెచ్. విద్యాసాగర్.

రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ కోటా బీ ఎస్సీ( ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్( ఫుడ్ టెక్నాలజీ) కోర్సులలో మిగిలిన సీట్లకి మూడవ దశ కౌన్సిలింగ్ ని ఈ నెల 14వ తేదీ( బుధవారం), 15 వ తేదీ( గురువారం) నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సిహెచ్. విద్యాసాగర్ ఓ ప్రకటన లో వెల్లడించారు. అదే విధంగా ప్రత్యేక కోటా బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల లో మిగిలిన సీట్లకి ఈ నెల 16 వ తేదీ( శుక్రవారం) కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ అయన వివరించారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరగనున్నాయని తెలిపారు. సీట్లు, ఫీజులు,కౌన్సిలింగ్ కి తీసుకొని రావాల్సిన ధృవపత్రాలు తదితర వివరాలని విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ఞఞఞ.జూఞ్ఖబ.వఎబ.ఱఅ. లో చూడవలసిందిగా తల్లితండ్రులు, విద్యార్థులకు అయన సూచించారు.

## తెల్లాపూర్ లో ఘనంగా దసరా, బతుకమ్మ పండుగ కానుకల పంపిణీ

-కేసీఆర్ నగర్ మహిళలు, మున్సిపల్ సిబ్బంది, ఆటో డ్రైవర్లకు బట్టలు

-పంపిణీ చేసిన మాజీ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి



**తెల్లాపూర్, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో పండుగ కానుకల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ నగర్ ఫేస్-1, ఫేస్-2 కాలనీలకు చెందిన మహిళలకు, తెల్లాపూర్ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి చీరలు, బట్టలు పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఆటో డ్రైవర్లకు దుస్తులు, పండుగ బహుమతులు అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలు ఈ కానుకలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన దసరా, బతుకమ్మ పండుగలు ప్రజల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తాయన్నారు. పండుగలు అనేవి కేవలం వేడుకలు మాత్రమే కాదు, ఒకరికొకరు సహాయం చేసుకునే సామాజిక బంధాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అత్యధిక ప్రవేశాలు రావాలి

బి. ధర్మ నాయక్.

కౌన్సిలర్లు, అధ్యయన కేంద్రాల సమన్వయంతో

ప్రవేశాల పెంపునకు కృషి చేయాలి.

బీఆర్ఏఓయూ ప్రవేశాలకు ఈ నెల 13 వరకు గడువు.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో గతంలో మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా అత్యధిక సంఖ్యలో ప్రవేశాలు నమోదయ్యేలా కృషి చేయాలని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ సూచించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 13వ తేదీతో గడువు ముగియనుందని, గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆదివారం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ కోర్సులు, ప్రవేశాల వివరాలను వెల్లడించారు. ఉన్నత విద్యను అందరికీ చేరువ చేయడంతోపాటు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో బీఆర్ఏఓయూ పలు కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని ధర్మ నాయక్ తెలిపారు. యూనివర్సిటీ ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీతోపాటు ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని వివరించారు. ఉద్యోగాలు చేస్తున్నవారు, కుటుంబ బాధ్యతల కారణంగా సంప్రదాయ కళాశాలల్లో చదువుకోలేకపోతున్నవారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమకు అనుకూలమైన సమయంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించే వెసులుబాటు ఈ విధానం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుంచి పలు నూతన పీజీ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎంఏ ఎడ్యుకేషన్, ఎంఏ ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్), మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎంఎస్డబ్ల్యూ), ఎమ్మెస్సీ జాగ్రఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంచుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఎంపిక చేసిన డిగ్రీ, పీజీ కోర్సులను ఆన్లైన్ విధానంలోనూ అందిస్తున్నట్లు ధర్మ నాయక్ తెలిపారు. బీకాం తెలుగు మాధ్యమం, బీకాం ఇంగ్లిష్ మాధ్యమం, ఎంఏ తెలుగు, ఎంకామ్, ఎంబీఏ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్సైట్. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. బి ఆర్ ఏ ఓ యు ఆన్లైన్. ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రాన్ని సంప్రదించి తదుపరి వివరాలు తెలుసుకోవాలని కోరారు. ప్రవేశాల పెంపునకు సమష్టి కృషి చేయాలి. గడువు ముగియడానికి కొద్ది రోజులే మిగిలి ఉన్నందున అర్హులైన విద్యార్థులకు సమాచారం చేరవేసి, వారు సకాలంలో దరఖాస్తు చేసుకునేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ భూక్యా వీరన్న, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పూల సోయగం..

ఆమనగల్లు సందడి!

ఎమ్మెల్యే కసిరెడ్డి, మాధవి సందడి..

దుర్గాభవానికి ప్రత్యేక పూజలు

సురసముద్రం చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలతో ఆమనగల్లు పట్టణం పూలవనంగా మారింది. మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆయన సతీమణి మాధవి వేడుకల్లో పాల్గొనగా, మాధవి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ ఉత్సాహాన్ని నింపారు. అనంతరం దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఆగమన వేడుకల్లో ఎమ్మెల్యే



పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాబోయే విజయదశమి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వర్షాభావం, నీటి కొరత, విద్యుత్ సమస్యలను అధిగమించే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ప్రార్థించారు. సురసముద్రం చెరువుకు కొత్త శోభబతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వచ్చే ఏడాది నాటికి సురసముద్రం చెరువును సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పత్యా నాయక్, వైస్ చైర్పర్సన్ తల్లోజు గీత ఆచారి, కమిషనర్ ఎస్. రాఘవేందర్రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహులు, బాలాజీ సింగ్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ముక్తాల వెంకటయ్య, ఎర్రబోలు మహేష్, పుల్లారెడ్డి, అనూష, శ్రీశైలం, నాగిళ్ల జగన్, అనిత, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అల్లాజిగౌడ్, కండె భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, వంశీ, శ్రీకాంత్ సింగ్, బాలాజీ సింగ్, మామిడిశెట్టి ప్రవీణ్, అనురాధ, రేవతి తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో శరన్నవరాత్రి శోభ!

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ప్రతిష్ఠ..





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి పూజా కార్యక్రమాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలోని మూలవిరాట్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తొలి రోజు పౌర్ణమి సందర్భంగా శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ బిక్కుమాండ్ల శ్రీనివాస్, బిక్కుమాండ్ల నరసింహ, వీరబొమ్మ రామ్మోహన్, పోలిశెట్టి నందు, ఎలుగూరి ఉదయ్, అర్థం లక్ష్మయ్య, నరసింహ, శ్యామ్తో పాటు పట్టణ ప్రజలు, కాలనీవాసులు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఘనంగా మెగా బతుకమ్మ సంబరాలు

-స్వర్గీయ రాగం సుజాత జన్మదిన వేడుకల సందర్భంగా రాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ లో పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల గొప్ప పూల పండుగ మన బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్. ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ సతీమణి స్వర్గీయ రాగం సుజాత జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాగం సుజాత నాగేంద్ర యాదవ్ ఫౌండేషన్ సహకారంతో చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో మెగా బతుకమ్మ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మెగా బతుకమ్మ సంబరాలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వి. హెచ్. హనుమంతరావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని, స్వర్గీయ రాగం సుజాత జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ సభ్యులు, రాగం ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో, ఆటపాటలతో సందడి చేశారు. ఆడబిడ్డలు రంగురంగుల బతుకమ్మలను పేర్చి సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలతో సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్ చోరీ ఆరోపణలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది!

నిరాధార ఆరోపణలతో ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు

బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారి విమర్శ



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** భారతదేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు 'ఓట్ చోరీ' పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి విమర్శించారు. ఎన్నికల ప్రక్రియపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే వాటిని సంబంధిత అధికారులకు సమర్పించి, చట్టబద్ధమైన మార్గాల్లో విచారణ కోరాలని ఆచారి సూచించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, అవి వాస్తవాలు, ఆధారాల ప్రాతిపదికన ఉండాలని అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రధానమంత్రి కావాల్సిన సందర్భంలో నెహ్రూ ఎలా ప్రధాని అయ్యారనే అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం కాంగ్రెస్ పాలనలోనే ప్రారంభమైందని గుర్తుచేస్తూ, ఎన్నికల ప్రక్రియపై ఆ పార్టీ చేస్తున్న విమర్శలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఓట్ల చోరీ జరుగుతోందన్న ఆరోపణలపై ఆ పార్టీ తన వైఖరిని వివరించాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్, ఇతర రాజకీయ శక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆచారి ఆరోపించారు. దేశ అభివృద్ధి, ఆర్థిక పురోగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు నమోదైనవారు, మరణించిన వ్యక్తుల పేర్లు, అర్హతలేని నమోదులపై ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టించవద్దని తల్లోజు ఆచారి హితవు పలికారు.

## మూసీ సుందరీకరణ పేరుతో అదనపు భూసేకరణ ఆపాలి

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బండ్లగూడ జాగీర్ వాసులు



**గండిపేట, అక్టోబర్ 11 (లోకల్ గైడ్):** మూసీ సుందరీకరణ పేరుతో బఫర్ జోన్ పరిమితిని దాటి అదనంగా భూములు సేకరించవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, బండ్లగూడ జాగీర్ దర్గా కాలేజ్ ప్రాంత నివాసితులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా ఇన్ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం ఆయన అధికారిక నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి తమ సమస్యలను వివరించారు.

బఫర్ జోన్ వరకే భూసేకరణ చేయాలి

మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే బఫర్ జోన్ పరిమితిని దాటి సుమారు 500 మీటర్ల వరకు భూములను సేకరించాలనే ప్రతిపాదనను అంగీకరించబోమని నివాసితులు స్పష్టం చేశారు. బఫర్ జోన్ పరిధిలో అవసరమైన భూములను మాత్రమే సేకరించాలని, మిగిలిన భూములను ఇతర అభివృద్ధి పనులకు లేదా హోటళ్ల నిర్మాణాలకు వినియోగించాలనే ఆలోచనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములు కోల్పోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.

స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత మంత్రుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రికి సూచించారు. మూసీ సుందరీకరణ పనుల వల్ల స్థానిక నివాసితులు భూములు కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం వారి అభ్యంతరాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## హస్లీ భవానీ మాత ఆలయ అభివృద్ధికి సుంకిరెడ్డి సహకారం

**ఆలయ ప్రారంభోత్సవానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ హాజరు**

**గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో ఐక్యత బలోపేతం: రాఘవేందర్ రెడ్డి**




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** కడ్తాల్ మండలం చిన్నవేముల పరిధిలోని బావి తండాలో హస్లీ భవానీ మాత ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకలుగా నిలుస్తాయని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా పెయింటింగ్ పనులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం అందించడంపై ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రామావత్ గోపినాయక్, ప్రేమ జవహర్‌లాల్, వార్డు సభ్యుడు అఖిల్, సీనియర్ నాయకులు చందర్, వినోద్, తల్లోజు రఘు, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ.. పల్లెపల్లెనా పూల పండుగ సందడి!

**శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో సంబురాల ప్రారంభం.. 18న సద్దుల బతుకమ్మతో ముగింపు**



**సిద్దిపేట,అక్టోబర్ 10 (లోకల్ గైడ్) :** తెలంగాణలో పూల పండుగ బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఉత్సవాలు ఈనెల 18న సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ పల్లెలు, పట్టణాలు బతుకమ్మ పాటలు, ఆటలతో మారుమోగనున్నాయి. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తారు. ప్రకృతితో మమేకమై, కుటుంబాల సుఖసంతోషాలు, పంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలను కోరుకుంటూ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేడు దేశవిదేశాల్లోనూ విశేష గుర్తింపు పొందుతోంది. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం ఈ పండుగలోని విశిష్టత. చివరి రోజైన సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించి, బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు. ఆటపాటలు, పూల అలంకరణలు, ఆత్మీయతతో తెలంగాణ పల్లెల్లో పండుగ శోభ నెలకొననుంది.

## మేడ్చల్ కలెక్టరేట్ లో దిశా సమీక్షా సమావేశం

**-కేంద్ర పథకాల అమలుపై ఎంపీ ఈటల రాజేందర్ సమీక్ష**

**-హాజరైన ఎమ్మెల్యేలు, కమిషనర్లు**




**సైబరాబాద్, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మేడ్చల్ కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతి, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. కేంద్ర నిధులతో చేపడుతున్న రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి హామీ తదితర పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. సమావేశంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో, సమర్థవంతంగా చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా నిరంతర పర్యవేక్షణతో పనులను వేగవంతం చేయాలని సూచించారు.

## గజ్వేల్ తహశీల్దార్ సస్పెన్షన్ పట్ల హర్షం



**నారాయణపేట అక్టోబర్ 11:** రైతును అవమానించిన గజ్వేల్ తహశీల్దార్ ను అధికారులు సస్పెండ్ చేయడం పట్ల నారాయణ పేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తహశీల్దార్ ను సస్పెండ్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనని నిరూపించుకున్నదని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రైతు సమస్యను పరిష్కరించాల్సిన అధికారి, రైతును చూసి "నిన్ను చూస్తే నవ్వొస్తుంది" అనడం బాధాకరం. ఇది ప్రజా పాలనకు విరుద్ధం అని అన్నారు.అలాంటి అధికారిపై చయ తీసుకుని ప్రభుత్వం అందరికీ హెచ్చరిక చేసినట్లు అయిందనీ అన్నారు.రైతును ఆదుకున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

## నేటి సి ఎం వీడియో కాన్ఫరెన్స్ ను అన్ని రైతు వేదికల్లో ప్రదర్శించాలి

**అందరు అధికారులకు**

**కలెక్టర్ ప్రియాంక ఆదేశశీ**



**నారాయణపేట అక్టోబర్ 11:** సోమవారం ఈ నెల12నాడు ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమమును జిల్లాలోనిఅన్ని రైతు వేదికలలో లైవ్ టెలికాస్ట్ చేయబడునని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతాంగానికి ప్రస్తుత పంటల కాపాడుకునే విధానము రాబోవు యాసంగి సీజన్లో, పంటల సాగు ప్రణాళిక ఎలా వుండాలి ఎలినినో తీవ్ర కరువును ఎలా తట్టుకోనే వ్యూహాలు గురించి ప్రసంగి స్తారనీ ,రైతులతో ముఖా ముఖి ఉంటుందనీ, రైతుల అభిప్రాయాలు తీసుకుంటా రనీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు నారాయణ పేట జిల్లాలోని 38 వి సి యూనిట్స్ గల రైతు వేదిక లలో అధిక సంఖ్యలో రైతు లు హాజరు ఐయ్యేలా వ్యవ సాయ అనుబంధ శాఖల అధికారులతో సంప్రదించి లబ్ధిదారులు అధిక సంఖ్యలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనేలా ఈ కార్యక్రమాన్ని జయప్ర దం ఐయ్యేలా అధికారులు అందరూ వ్యవసాయ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలనీ కోరారు.

# గేట్ కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని నాగులమ్మ సన్నిధిలో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ రెండో రోజు వేడుకలు!

**పూల పండుగలో మహిళలు, చిన్నారుల సందడి.. సంప్రదాయ పూజలు, డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు**



**కారేపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గేట్ కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని నాగులమ్మ తల్లి ఆలయం వద్ద మహిళలు రెండో రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, నాగులమ్మ తల్లి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ పండుగ సంబరాల్లో మునిగితేలారు. మహిళల పూజలు, సంప్రదాయ పాటలు, చిన్నారుల సందడితో ఆలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

**రెండో రోజు బతుకమ్మకు ప్రత్యేక విశిష్టత**



బతుకమ్మ తొమ్మిది రోజుల పండుగలో ప్రతి రోజుకు ఒక ప్రత్యేకత ఉంటుంది. రెండో రోజును అటుకుల బతుకమ్మగా జరుపుకుంటారు. ఈ రోజున గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి, అటుకులు, బెల్లం, పప్పు తదితర నైవేద్యాలను సమర్పించడం సంప్రదాయం. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని మహిళలు అమ్మవారిని ప్రార్థిస్తారు. పూలను దేవతా స్వరూపంగా భావించి పూజించడం, ప్రకృతిని ఆరాధించడం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి పండుగను జరుపుకోవడం బతుకమ్మ పండుగలోని అంతరార్థం. ఈ సంప్రదాయ విశిష్టతను చాటుతూ గేట్ కారేపల్లి నాగులమ్మ తల్లి ఆలయం వద్ద మహిళలు రెండో రోజు బతుకమ్మ వేడుకలను భక్తి పారవశ్యంతో నిర్వహించారు.

**పూల బతుకమ్మలతో ఆలయ ప్రాంగణం కళకళ**

వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి, వాటి చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ పూజలు చేశారు. అనంతరం డీజే సంగీతానికి అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలను మరింత సందడిగా జరుపుకున్నారు. మహిళల కోలాటాలు, యువత ఉత్సాహం, చిన్నారుల ఆటపాటలతో గేట్ కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

**తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక**

బతుకమ్మ పండుగ కేవలం పూలతో జరుపుకునే వేడుక మాత్రమే కాకుండా తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐకమత్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చడం, వాటిని భక్తితో పూజించడం, సమూహంగా పాటలు పాడుతూ నృత్యాలు చేయడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం ద్వారా మహిళలు తమ సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేస్తున్నారు. నాగులమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు, యువత, పెద్దలు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. సంప్రదాయ పూజలకు ప్రాధాన్యతనిస్తూ, భక్తి భావంతో సాగిన రెండో రోజు బతుకమ్మ వేడుకలు గేట్ కారేపల్లిలో పండుగ సందడిని నింపాయి.గమనిక: రెండో రోజు బతుకమ్మను సాధారణంగా అటుకుల బతుకమ్మగా పిలుస్తారు. ఈ రోజు అటుకులు, బెల్లం, పప్పుతో నైవేద్యం సమర్పించడం సంప్రదాయం.

# అమృత్ పథకంలో అక్రమాలు సహించం

**నాణ్యతగా పనులు చేయాలి**

**రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య**



**నారాయణపేట అక్టోబర్ 11 :** మక్తల్ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనుల్లో అక్రమాలను సహించే ప్రసక్తే లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య స్పష్టం చేశారు.ఆదివారం మక్తల్ పట్టణంలో జరుగుతున్న పనులకు పరిశీలించారు.ట్యాంక్ నుంచి వెళ్లే మెయిన్ పైపులైన్ 12 ఇంచులు వేయాలనీ ఆయన డిమాండ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మక్తల్ పట్టణ అభివృద్ధి కోసం అమృత్ 2.0 పథకం కింద గొప్ప పనులు మంజూరు చేస్తే, మెగా కంపెనీ పనితీరును, కాంట్రాక్టర్ల అవినీతిని, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. మక్తల్ పట్టణంలో ఆరు లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంకు నుంచి పట్టణంలోకి వచ్చే ప్రధాన పైపులైన్ 12 ఇంచులు ఉండాల్సి ఉండగా, నాలు గు ఇంచుల చిన్న పైపును ఏర్పాటు చేయడంపై మండి పడ్డారు. మార్కెట్ మెయిన్ రోడ్డులో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 4 ఇంచుల చిన్న పైపును వెంటనే తొలగించి, 12 ఇంచుల ప్రధాన పైపులైన్ వేయాలని అధికా రులను, కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. కాలనీ లు, గల్లీలకు వెళ్లే కనెక్షన్లకు మాత్రమే 4 ఇంచుల చిన్న పైపులు ఏర్పాటు చేయాల ని స్పష్టం చేశారు.ఇక్కడ పార్టీలతో పనిలేదు ప్రజల కు సరైన అభివృద్ధి పనులు జరగాలన్నారు.మాకు చిన్న పైపుతోనే కనెక్షన్ ఇవ్వండి, చిన్న పైపు ఉన్నా పర్వా లేదు అని కొందరు కాంగ్రెస్ నాయకులు చెప్పడం విచిత్రంగా ఉందని బీజేపీ నాయకులు అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు నాణ్యమైన అభి వృద్ధి పనులు అందించడ మే అందరి లక్ష్యం కావాలని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా మెయిన్ పైపులైన్ 4 ఇంచులు ఏర్పాటు చేయడం వల్ల పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. ప్రజలకు భవి ష్యత్తులో నీటి సమస్యలు రాకుండా ముందుగానే సరైన నిర్ణయం తీసుకో వాలని కోరారు.12 ఇంచుల పైపులైన్ ఏర్పాటు చేసే వరకు పనులు ముందుకు సాగకూడదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మెగా కంపెనీ కాంట్రాక్టర్లు పనితీరును సరిదిద్ది, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయ కులు సోమశేఖర్ గౌడ్, కర్నే స్వామి, దేవ రింటి నరసింహారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పి.కె. నరసింహ, టైలర్ నరేందర్, మహేష్ సాగర్, బ్యాటరీ రాజు, నాగరాజు గౌడ్, కల్లూరి ఆంజనేయులు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ ఎంట్రెన్స్ పరీక్ష

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట అక్టోబర్ 11:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల లో పోలీస్ శాఖ ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రవేశ పరీక్ష ప్రశాం తంగా ముగిసింది. పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి, పరీక్ష నిర్వ హణ తీరును సమీక్షించా రు.ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 579 మంది అభ్య ర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 413 మంది పరీ క్షకు హాజరయ్యారు. 166 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 70.3 శాతం మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పోలీస్ బందోబస్తు మధ్య పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించి నట్లు ఎస్పీ తెలిపారు.త్వరలోనే పరీక్ష ఫలితాల ను వెల్లడించి, మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సై, కాని స్టేబుల్ ఉద్యోగాల సాధ నకు అవసరమైన ఉచిత శిక్షణతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణ, స్టడీ మెటీరియల్ అందించను న్నట్లు తెలిపారు. నిరుపేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతకు ఈ ఉచిత కోచింగ్ ఎంతగానో ఉపయో గపడుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని పోలీస్ ఉద్యో గాలు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులకు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా లయన్స్ క్లబ్ సహకా రంతో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ బందో బస్తులో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎ స్పీ లు మహేష్, నల్లపు లింగయ్య,సి ఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగ వంత్ రెడ్డి, సైదులు ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నా రు.

## విధి నిర్వహణలో నిజా యితీ చాటుకున్న ఎస్సై , ఎచ్ సి



**నారాయణపేట అక్టోబర్ 11:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత పోలీస్ కోచింగ్ ఎంట్రెన్స్ పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నగదు రోడ్డుపై పడిపోగా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఆ నగదును బాధ్యతాయు తంగా సంబంధిత అభ్యర్థికి తిరిగి అందించి నిజాయితీ ని చాటుకున్నారు.ఉచిత పోలీస్ కోచింగ్ ఎంట్రెన్స్ పరీక్ష సందర్భంగా కళాశాల గేట్ వద్ద విధులు నిర్వహి స్తున్న ధన్వాడ హెడ్ కాని స్టేబుల్ శ్రీనివాసులుకు రోడ్డుపై పడిపోయిన నగదు కనిపించింది. దీంతో ఆయ న ఆ నగదును భద్రపరిచి, స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు కు అప్పగించారు. అనంతరం ఎస్సై వెంకటే శ్వర్లు పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులను విచా రించి, కృష్ణ మండలం కున్సి గ్రామానికి చెందిన మహేష్ అనే అభ్యర్థి పరీక్షకు హాజ రయ్యే హడావుడిలో తన నగదు రోడ్డుపై పడిపోయి నట్లు గుర్తించారు.విచారణ అనంతరం ఆ నగదు 145 0 రూపాయలు మహేష్‌దే నని నిర్ధారించుకుని, అతనికి తిరిగి అందజేశా రు. తన నగదును భద్రంగా తిరిగి అందించిన పోలీసుల కి మహేష్ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ప్రజల ఆస్తి, సొమ్ము పట్ల బాధ్య తాయుతంగా వ్యవహ రిస్తూ నిజాయితీని చాటు కున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎస్సై వెంకటే శ్వర్లును పలువురు అభినం దించారు. పోలీస్ శాఖలో విధి నిర్వహణతో పాటు ప్రజల పట్ల బాధ్యత, నిజాయితీ, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఉంటుందని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

## వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి



**నారాయణపేట అక్టోబర్ 11:** దసరా బ్రహ్మోత్సవా లు,దేవినవరాత్రుల సందర్భంగా ఆదివారం శ్రీ. యానగుంది మాతా మానికేశ్వరి సూర్యనంది క్షేత్రం పై వెలిసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు విజయ్ సాగర్,ప్రతాప్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,గురునాథ్ గౌడ్, అట్టు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంసీ వాక్-ఫ్రీ డ్రైవ్.. మూడు జోన్లలో 270 ఆక్రమణల తొలగింపు

**-15.87 కిలోమీటర్ల మేర ఫుట్‌పాత్‌లను పాదచారులకు అందుబాటులోకి తెచ్చిన అధికారులు**



**సైబరాబాద్, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) పాదచారులకు ఇబ్బందులు తొలగించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూడు జోన్ల పరిధిలో వాక్-ఫ్రీ డ్రైవ్ ను ముమ్మరంగా కొనసాగిస్తోంది. రహదారులు, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఆక్రమణలను అధికారులు తొలగించారు. ఈ డ్రైవ్ లో భాగంగా మూడు జోన్ల పరిధిలో మొత్తం 321 ఆక్రమణలను తొలగించి, 15.17 కిలోమీటర్ల మేర ఫుట్‌పాత్‌లను క్లియర్ చేశారు. పాదచారులకు సురక్షితమైన, సులభమైన రాకపోకలకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు. "జోన్ల వారీగా వివరాలు" శేరిలింగంపల్లి జోన్: 133 ఆక్రమణలు, 8.30 కిలోమీటర్లు, నార్సింగి-15, పటాన్‌చెరు-25, అమీన్‌పూర్-27, మియాపూర్-18, శేరిలింగంపల్లి-25, గాజులరామారం-23 "కూకట్‌పల్లి జోన్: 103 ఆక్రమణలు, 3.50 కిలోమీటర్లు" మాదాపూర్-43, ఆల్విన్ కాలనీ-26, కూకట్‌పల్లి-25, మూసాపేట్-9 "కుత్బుల్లాపూర్ జోన్: 85 ఆక్రమణలు, 3.37 కిలోమీటర్లు" చింతల్-13, జీడిమెట్ల- 20, కొంపల్లి-11, నిజాంపేట్-12, దుండిగల్-16, మేడ్చల్-13 ఆక్రమణలు తిరిగి ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ, ఫాలోఅప్ తనిఖీలు చేపడుతామని సీఎంసీ అధికారులు తెలిపారు. ఫుట్‌పాత్‌లు పూర్తిగా పాదచారులకే అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతాయన్నారు.

## ఆపదలో అండగా.. ఆత్మీయతలో ముందుగా!

**సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ మానవీయ స్పందన**

**సబ్‌హెడ్‌లైన్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ గుగులోత్ సుజాత సంతోష్‌కు ఆస్పత్రిలో పరామర్శ.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**



**కారేపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, తోటి ప్రజాప్రతినిధులకు భరోసా కల్పించడమే నిజమైన నాయకత్వమని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదేపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ తన సేవాభావంతో చాటిచెప్పారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాటిమీద గుంపు గ్రామ సర్పంచ్ గుగులోత్ సుజాత సంతోష్‌ను ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. తోటి ప్రజాప్రతినిధి ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, స్వయంగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించడం రంజిత్ కుమార్‌లోని మానవత్వానికి, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. పదవులు, హోదాలకు అతీతంగా కష్టసమయంలో అండగా నిలవడం, బాధితులకు ధైర్యం చెప్పడం ఆయన బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రజాసేవలోనే కాదు.. ఆపదలోనూ తోడుగా నిలిచే నాయకుడిగా భూక్య రంజిత్ కుమార్ తన ప్రత్యేకతను చాటుకున్నారు.

## ఉపాధ్యాయుల పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు కృషి చేస్తా!

గ్రేడ్--2 భాషా పండితులు, పీఈటీల సమస్యల పరిష్కారానికి
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ



**కారేపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్ ):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఐటీడీఏల్లో పనిచేస్తున్న గ్రేడ్--2 తెలుగు, హిందీ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల అప్‌గ్రేడేషన్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ (టీఈఏటీఎస్) ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పోస్టుల అప్‌గ్రేడేషన్ కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి, పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన మార్గదర్శకాలు త్వరగా విడుదలయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే హామీపై అసోసియేషన్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఈఏటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు వేదికల్లో 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారం

రబీ పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన
మూడు రైతు వేదికల్లో ఏర్పాట్లు పూర్తి




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** రైతులకు రానున్న రబీ సీజన్ పంటల ప్రణాళిక, అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని సోమవారం ఆమనగల్లు మండలంలోని మూడు రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ నెల 12న ఉదయం 11 గంటల నుంచి ముఖ్యమంత్రి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఆమనగల్లు, అకుతోటపల్లి, రామ్‌నుంతల రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ సీజన్‌లో పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, సాగు, పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు హాజరుకావాలని వ్యవసాయ అధికారి కోరారు. రైతులు తమకు సమీపంలోని రైతు వేదికకు ఉదయం 11 గంటలకు చేరుకుని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆమనగల్లు లో ఘనంగా గ్యార్మీ వేడుకలు

ముస్లింల మతగురువు హజ్రత్ సయ్యద్ జిలానీ పాషా ఖాద్రి ముఖ్య అతిథి
గౌసే పాక్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు.. సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదానం




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గ్యార్మీ వేడుకలను ముస్లిం మైనారిటీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ముస్లింల మతగురువు హజ్రత్ సయ్యద్ జిలానీ పాషా ఖాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్యార్మీ షరీఫ్ జెండాతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసే పాక్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించారు. వేడుకలను పురస్కరించుకుని మైనారిటీ నాయకుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మతగురువులు మౌలానా అబ్దుల్ కరీం, మైనారిటీ నాయకులు, ముస్లిం పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## మంచిరామి గ్రామంలో బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం

సర్పంచ్ ఉప్పు లక్ష్మి చొరవతో 9.1 విద్యుత్ స్తంభం ఏర్పాటు



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 11 లోకల్ గైడ్ :** మంచిరామి గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదకరంగా వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ వైర్ల సమస్యకు సర్పంచ్ శ్రీమతి ఉప్పు లక్ష్మి చొరవతో పరిష్కారం లభించింది. బస్టాండ్ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు, ధాన్యం బస్తాలతో వెళ్లే హార్వెస్టర్ల రాకపోకలకు ఈ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి, 9.1 విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించి వైర్ల సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రమాదం జరిగే అవకాశం తగ్గడంతో పాటు గ్రామస్తులు, వాహనదారులకు ఇబ్బందులు తొలగాయి. సమస్యనుపరిష్కరించేందుకు చొరవ చూపిన సర్పంచ్ ఉప్పు లక్ష్మితో పాటు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలం స్వరంగ మార్గం పూర్తయితే నల్లగొండ జిల్లా ప్రజలకు త్రాగు నీటి సమస్య నుండి ఉపశమనం లభించడంతోపాటు రైతులకు సాగునీటి భద్రత చేకూరుతుంది.

## కాటారంలో నాథ్ సంకేత్ పత్తి పంట ప్రదర్శన..




**కాటారం, లోకల్ గైడ్ :** కాటారం మండలంలోని గుమ్మల్లాపల్లి గ్రామంలో పత్తి పంట ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుమ్మల్లపల్లి గ్రామ రైతు కంకణాల సురేందర్ రెడ్డి పత్తి చేనులో నాథ్ సీడ్ విత్తన సంస్థ ఆధ్వర్యంలో నాథ్ సంకేత్ పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి, ఇప్పలపల్లి దేవేందర్ మాట్లాడుతూ.. నాథ్ సంకేత్ సంకర పత్తి రకం ఈ సంవత్సరం తక్కువ వర్షాలు ఉన్నా మంచి పంట వచ్చిందని అన్నారు. ఈ రకం గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను తట్టుకొని పంట ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ పత్తి పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంస్థ పంపిణీదారుడు బొమ్మ సమ్మిరెడ్డి మరియు విక్రయదారుడు పోటు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఐక్యత భరోసా!

ఉద్యోగాల కల్పన నుంచి ఆధునిక సాంకేతిక శిక్షణ వరకు.. యువత భవిష్యత్తుకు బాటలు
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
ఆధ్వర్యంలో 25వ ఉద్యోగ మేళా.. ఈ నెల 13న ఆమనగల్లులో నిర్వహణ




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, నైపుణ్యాభివృద్ధి ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 13న 25వ ఉద్యోగ మేళా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉద్యోగ మేళాను ఈ నెల 13వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్ వరకు చదివిన 18 నుంచి 32 ఏళ్ల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫాక్స్‌కాన్‌తో పాటు ఎలక్ట్రానిక్స్, ఐటీ, ఔషధ తయారీ, నిర్వహణ తదితర రంగాలకు చెందిన సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. మహిళలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

### ఉద్యోగులతో పాటు సౌకర్యాలు

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలతో పాటు ఉచిత భోజనం, రాకపోకలకు బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు ఆధార్, పాన్ కార్డులు, విద్యార్హతల ధ్రువపత్రాలు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పాటు ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు.

### ఆధునిక సాంకేతికతలో శిక్షణ

ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు యువతకు కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి ఆధునిక సాంకేతిక కోర్సుల్లో శిక్షణ అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. పోలీసు శాఖలో ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షల సన్నద్ధతలోనూ సహకారం అందిస్తున్నట్లు వివరించారు.

### సామాజిక సేవలోనూ ముందంజ

యువత ఉపాధి, నైపుణ్యాభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలపైనా ఐక్యత ఫౌండేషన్ దృష్టి సారిస్తోందని తెలిపారు. 'స్వచ్ఛ జలధార' కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తాగునీటి ట్యాంకులను దశలవారీగా శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు చేరువ చేయడం, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.

## శ్రీశైలం స్వరంగ మార్గం పూర్తయితే నల్లగొండ జిల్లా ప్రజలకు త్రాగు నీటి సమస్య నుండి ఉపశమనం లభించడంతోపాటు రైతులకు సాగునీటి భద్రత చేకూరుతుంది.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయితే నల్లగొండ జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య నుండి ఉపశమనం లభించడంతో పాటు, రైతులకు సాగునీటి భద్రత చేకూరుతుందని ,అలాగే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం లో సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కనగల్ మండలం, షేరి లింగోటం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2028 జూన్ నాటికి శ్రీశైలం సొరంగ మార్గాన్ని పూర్తి చేసి, రైతులకు రెండు పంటలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పనులను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు సుమారు 800 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పనులు పూర్తయితే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని , దేవరకొండ, మునుగోడు, ప్రాంతాలకు సాగునీటితోపాటు, నల్లగొండ నియోజకవర్గంలో సుమారు 2.30 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని మంత్రి తెలిపారు. గంధమల్ల, బస్వాపురం ప్రాజెక్టుల పనులను కూడా వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని,తెలంగాణలో రహదారులను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--విజయవాడ రహదారి అభివృద్ధికి రూ.12 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని , జాతీయ రహదారులపై గుర్తించిన 17 బ్లాక్ స్పాట్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేస్తామని చెప్పారు యాదాద్రి--భువనగిరి రహదారి పనులను నవంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఆర్డీవో వై .అశోక్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు ,అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## వచ్చే జూన్ కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
పొన్నెకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి




**ఖమ్మం, అక్టోబర్ -11: లోకల్ గైడ్ :** వచ్చే జూన్ కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. నిర్మాణాల్లో 4 ఆకాడమిక్ బ్లాకుల్లో ఒక బ్లాక్ స్లాబ్ లెవల్, రెండు బ్లాకులు బేస్మెంట్ స్థాయిలో ఉండగా, ఒక బ్లాక్ పనులు ఇంకనూ ప్రారంభించలేదని అన్నారు. సీనియర్ హాస్టళ్లు 9 లో, ఒక హాస్టళ్లు జి ప్లస్ 1 స్లాబ్ పూర్తవగా, 5 హాస్టళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ వరకు జరిగాయని, 3 హాస్టళ్లు ఇంకా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, జూన్ కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న భవన సముదాయాలను మంత్రి పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని మంత్రి అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజ నిర్మాణం అవుతుందన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుధైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేశీదర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## హఫీజ్‌పేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పి ఎల్ వై హోమ్స్ వద్ద బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బీజేపీ హాఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనుషా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై మహిళలకు, ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ పూలతో బతుకమ్మ తల్లిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని, మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. మన పండుగలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బి ఎల్ వై హోమ్స్ వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో హాఫీజ్‌పేట్ తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సంబరాలు జరుపుకున్నారు. మహిళల ఆటపాటలు, సాంస్కృతిక సందడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మలను తీసుకువచ్చిన మహిళలకు, పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బోయిని అనుషా మహేష్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నాయకులు, మహిళలు, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారంలోకి రానున్నది బి ఆర్ స్సే

- బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి.

బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు.
తెలంగాణలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇక నూకలు చెల్లాయి.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఇక నూకలు చెల్లాయని, ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బి ఆర్ స్సేనని బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, మోహన్ రెడ్డి నగర్, శ్రీరాంనగర్ బస్తీలకు చెందిన వివిధ పార్టీల యువకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా వేసి స్వాగతం పలికారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిరాకముందు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను (420 హామీలను) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీస్తున్న తీరు తమను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా 'ల్యాండ్ ఆక్టివేషన్' (భూ సేకరణ) పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను లాక్కుంటున్న సమయంలో, బాధితులకు అండగా నిలుస్తూ కార్తీక్ రెడ్డి కష్టకాలంలో ప్రజల పక్షాన పోరాడుతున్నారని, ఆయన ప్రజాక్షేత్ర పోరాటాలకు ఆకర్షితులై తాము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ ముదిరాజ్ , మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ , రాము యాదవ్ , మైసీ రెడ్డి , అక్కెం రఘు యాదవ్ , కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను , రాజేష్ యాదవ్ , రామ స్వామి , మోహన్ , ఆనంద్ , భాస్కర్ నేత , మల్లేష్ నేత పార్టీలో చేరిన వారిలో సురేష్ ముదిరాజ్ టీం , సాజిద్ టీం , సయ్యద్ టీం , కార్తీక్ టీం , వినయ్ కుమార్ టీం తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## శుభప్రదం షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

ప్రారంభించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, సినీ నటీమణులు



**గండిపేట్, అక్టోబర్ 11 (లోకల్ గైడ్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌షాకోట్ మెయిన్ రోడ్ పక్కన ఏర్పాటు చేసిన శుభప్రదం షాపింగ్ మాల్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, సినీ నటీమణులు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ, షాపింగ్ మాల్‌కు వచ్చే వినియోగదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందేలా నాణ్యత, ధరల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, షాపింగ్ మాల్ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానం.

18 వ శతాబ్దం నుండి వెలుగులోకి వచ్చిన కలియుగ వైకుంఠ కోవెల.

కొలిచిన భక్తులకు కొంగు బంగారమైన దేవదేవుడు అలనాటి వెంకటేశ్వరుడు.



**లోకల్ గైడ్ న్యూస్, (కొందుర్గ్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం లోని వెంకిర్యాల గ్రామ రెవెన్యూలో గల దక్షిణ భాగంలో కొలువైన దేవదేవుడు వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాచీన కాలం ప్రకారం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఇదీ. ఇక్కడ వ్యవసాయ పంటపొలాల్లో రైతుకు వ్యవసాయం పనులు చేస్తుండగా బయట పడిన వెంకటేశ్వర స్వామి శిలశిల్పం ఆ పరిసరా ప్రాంతంలో ఎంత దూరములో పెట్టిన మరునాడు ఉదయం తిరిగి అదే పవిత్ర స్థలము లో ఉండటం వలన అక్కడి ప్రజలు విశేష మహిమలు గల దేవదేవుడు వెంకటేశ్వర స్వామి కీర్తించారు. క్రీస్తు శకం 18 వ దశాబ్దం, నుండి చిన్నపాటి గుడిని నిర్మించి ఆరాధించే వారని అంటునారు, అనతికాలంలో 1991 నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం కావటం వల్ల అతి సుందరమైన నూతన దేవాలయం నిర్మించి,వేద సంప్రదాయాల ప్రకారం ఆరాధిస్తున్నారు ఈ దేవస్థానాన్ని ప్రాచీన కాలం నుండే దూప దీప నై వేద్యాల కోసం 23 ఎకరాల 18 గుంట ల భూమిని అప్పుడే కేటాయించారు. ఈ ప్రముఖ ఈ దేవస్థానం ఎండోమెంట్ ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తుంది దేవాలయ అర్చక పూజారి, విజయ కుమార్ ఇక్కడ ప్రతిరోజూ దూప దీప నైవేద్యం అర్చక పూజలు చేస్తున్నారు, దేవాలయ ఆవరణలో విశాలమైన స్థలం 10 ఎకరాలలో చింత చెట్లు ఉండటం వలన చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనికూడా పిలుస్తారు.దేవాలయ ఈఓ శ్రీనివాస శర్మ, చైర్మన్ రాఘవేదర్, గౌడ్,, ప్రతి సంవత్సరం కొత్త నూతన కాంతులతో జనవరి 13 నుండి 5 రోజుల పాటు చింతల వెంకటేశ్వర స్వామి పవిత్ర ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తారు..అక్కడి గ్రామీణ ప్రత్యేక సంప్రదాయ పూజలు ,బండ్లు బోనాలు కూడా చక్కగా నిర్వహిస్తారు..ప్రతి సంవత్సరం దేవుని భూమిని రైతుకు కౌలుకు సాగుచేస్తూ అట్టి ఆదాయాన్ని దేవస్థానం ,కు అప్పజెప్పుతారు,ఈ వెంకటేశ్వర స్వామి దేవస్థానం విశాల ప్రాంగణంలో గ్రామ దేవత మైసమ్మ తల్లి దేవాలయం, లార్డ్ హనుమాన్ దేవాలయం సైతం ఉండటం ఇక్కడి ప్రత్యేకత,రండి మనం సైతం ఒకసారి వెళ్ళి చూద్దాం,ఇంతటి ప్రత్యేకతఃలు గల కలియుగ వైకుంఠ దేవదేవుని సన్నిధానం.చూసి తరించి ధన్యులమౌదాం.

## సత్తుపల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల....

పాల్గొన్న స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్.



**సత్తుపల్లి: లోకల్ గైడ్:** ఉదయం ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమములో మంత్రి తుమ్మలతో పాటు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్ మరియు రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి తో పాటు ఆ సంఘ నాయకులు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సాంప్రదాయ వాతావరణంలో బతుకమ్మ వేడుకలు

తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు..

మహిళల ఆటపాటలతో సందడి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు పూజలు నిర్వహించారు.ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి,రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి సంప్రదాయబద్ధంగా వేడుకలను జరుపుకున్నారు.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబరాలు మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతు,చప్పట్లతో బతుకమ్మల చుట్టు ఆడిపాడారు.పల్లె సంస్కృతిని ప్రతిబింబించే జానపద గీతాలు,మహిళల కోలాటాలు,ఆటపాటలతో వేడుకల ప్రాంగణాలు సందడిగా మారాయి.తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగతో విడదీయలేని అనుబంధం ఉంది.ప్రకృతిని ఆరాధించడం,పూల గొప్పతనాన్ని చాటిచెప్పడం,కుటుంబ సభ్యుల సుఖసంతోషాలను కాంక్షించడం ఈ పండుగ ప్రత్యేకత.గత 8వందల సంవత్సరాలుగా తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం మహిళలు కూడా ఉత్సాహంగా కొనసాగిస్తు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటుతున్నారు.పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా బతుకమ్మ పండుగ వేడుకలు సంప్రదాయ వాతావరణంలో కొనసాగుతుండటంతో జిల్లా వ్యాప్తంగా పండుగ సందడి నెలకొంది.తెలంగాణ సంస్కృతి,ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిభావంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యత....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాలేరు నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి



**ఖమ్మం, అక్టోబర్ -11: లోకల్ గైడ్:** ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏదులాపురం మునిసిపాలిటీ 23 వ వార్డులో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గిరిజన భవనం, కూసుమంచి మండలం మంగళితాండ గ్రామంలో మంగళితాండ నుండి దుబ్బబండ వరకు రూ. 163.14



లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు, జుజ్జుల్ రావుపేట గ్రామంలో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న 100 కేఎల్ ఓహెచ్ఎస్ఆర్, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మంగళితాండ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 30 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి చెక్కుల పంపిణీ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాల లబ్ధి చేకూరుస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నదని తెలిపారు. ఇందరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్నబియ్యం పంపిణీతో పాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించమనే దుష్ప్రచారం నమ్మొద్దని, కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఎల్నినో కారణంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాగునీరు, కరెంట్ సమస్య తీవ్రంగా ఎదురవుతుందని, ప్రమాదం అంచున ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరంట్ ను యూనిట్ కి 15 రూపాయలు పెట్టి కొనాలన్నా, ఏ ప్లాట్ ఫామ్ లోనూ కరంట్ అందుబాటులో లేదన్నారు. రైతన్నలు మొదటి పంటను వేసి ఇబ్బంది పడకుండా, ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మొదటి పంటను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే, నీటి, కరెంట్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతన్నలు రెండవ పంట వెయ్యొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదలాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉప కేంద్రం....

ప్రజలకు అందని వైద్య సేవలు..

గోడలకు పగుళ్ళు,చుట్టు పిచ్చి మొక్కలు.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** కాసిపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయలతో నిర్మాణం పూర్తి చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని 2సంవత్సరాలు గడిచిపోయినప్పటికి ప్రారంభించక పోవడం శోచనీయం అని సిపిఐ ఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి,రాయిసెంటర్ మేటి ఆదివాసి నాయకుడు కొడప అనంతరావులు ఆరోపించారు.ఆదివారం ఉప కేంద్రాన్ని సందర్శించి వారు మాట్లాడారు.ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు చేరువవుతాయని ఆశించినప్పటికీ,అది ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు నిరాశ ఎదురవుతోందని వారు పేర్కొన్నారు.ప్రారంభం కాకుండానే మొత్తం గోడలు పగుళ్ళు వచ్చాయని,చుట్టు పిచ్చి మొక్కలతో నిండిపోయిందని,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడం,గర్భిణులకు వైద్య సేవలు,చిన్నపిల్లలకు టీకాలు,సాధారణ ఆరోగ్య పరీక్షలు వంటి సేవలను అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి.అయితే కాసిపేటలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి,ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభానికి అవసరమైన చర్యలు చేపట్టి,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా ఎంతో విలువైన బాడీ ఫ్రిజర్ మూలకు పడడం మూలకు పడడం వల్ల ప్రజలకు ఉపయోగపడడం లేదని, ఇప్పటికైనా ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తు సంబంధిత ప్రజాప్రతినిధులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమస్యపై దృష్టి సారించి,కాసిపేట గ్రామపంచాయతీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలు సామాజిక కార్యకర్తలు శిలోజు మురళి,సిరాజ్ ఖాన్,బుగ్గ గూడెం ఉప సర్పంచ్ మెంద్రపు రాజయ్య,వార్డు సభ్యులు నిచ్చకొల్ల శంకర్,బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జీ సోదారి సురేష్,భూక్యా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య బదిలీ

షాద్ నగర్ నూతన ట్రాఫిక్ సిఐగా వెంకటేశ్వర్లు

కేశంపేట సీఐ నరహరి స్థానంలో రూరల్ సిఐ శ్రీనివాస్



**కేశంపేట్, ( లోకల్ గైడ్ ):** షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శంకరయ్య యాదవ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విఆర్ నుంచి వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ సిఐ గా పని చేసిన శంకరయ్య యాదవ్ ఆమన్ గల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ శాఖ విడుదల చేసిన బదిలీ ఉత్తర్వులతో వీరికి స్థాన భ్రంశం కలిగింది. అదేవిధంగా కేశంపేట సిఐ నరహరి కూడా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో షాద్ నగర్ రూరల్ సిఐ శ్రీనివాస్ కేశంపేట సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

## రాజ్యాంగ హక్కులను కాలరాయడం మోడీకే చెల్లింది...

ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ ను పదవి నుండి తొలగించాలి



**బెల్లంపల్లి (లోకల్ గైడ్):** రాజ్యాంగ హక్కులను కాలరాయడం ప్రధాని మోడీకే చెల్లిందని మార్క్సిస్టుకమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతు దేశ పౌరుడి ఓటు హక్కును కాలరాస్తున్న ఎస్ఐఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తు,ఇందుకు ప్రధాన బాధ్యులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన ప్రజా ఆందోళన మార్చ్‌లో పాల్గొనేందుకు వస్తున్న ప్రజలపై ముందస్తు నిర్బంధాలు విధించడం,కార్యకర్తలు,నిర్వాహకుల ఇళ్లకు పోలీసులు వెళ్లడం,వివిధ ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలేనని అన్నారు.250రైలు సర్వీసులను రద్దు చేయడం,57ఢిల్లీ మెట్రో స్టేషన్లను మూసి వేయడం,ఇంటర్నెట్ సేవలను ఆపివేయడం,7అంచల భారీ బారికేడ్లు ఏర్పాటు చేయడం,వ్యాపార సముదాయాలను మూసివేయించడం వంటి చర్యలు ప్రజల స్వేచ్ఛాయుత రాకపోకలకు ఆటంకం కలిగిస్తాయన్నారు.ఇలాంటి చర్యల వల్ల రైతులు,కార్మికులు,విద్యార్థులు,రోజువారీ కూలీలు,వైద్య చికిత్స కోసం ప్రయాణించే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.భావప్రకటనా స్వేచ్ఛ,శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు,దేశంలో స్వేచ్ఛగా సంచరించే హక్కులు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన గుర్తుచేశారు.పరిపాలనాపరమైన ఆంక్షలు చట్టబద్ధంగా ఉండాలని,శాంతియుత ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి అనవసరమైన అడ్డంకులు సృష్టించ కూడదని,శాంతియుత ప్రజా పోరాటాలను అడ్డుకోవడం కాకుండా ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ఉద్యమాలను ఎంత అణిచి వేయటానికి ప్రయత్నిస్తే అంతకు ఎక్కువ ఉద్యమాలు ఉదృతం అవుతాయని అన్నారు.

## కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు రాజు...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సి ఈ ఆర్ క్లబ్బులో గత శుక్రవారం జరిగిన సింగరేణి కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలలో మందమర్రి కేకే 5గనిలో ఎలక్ట్రిషయన్ గా పనిచేసే ఇరుకుల రాజు అత్యంత ప్రతిభ కనబరిచి కోలిండియా పోటీలకు ఎంపికయ్యాడు. 80కిలోల విభాగంలో పాల్గొని విజేతగా నిలిచాడు. అదేవిధంగా 55కిలోల విభాగంలో కృష్ణ స్వామి ద్వితీయ స్థానం పొందారు. త్వరలో కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీలలో ఇరువురు క్రీడాకారులు పాల్గొంటారు. రాజు కోల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం పట్ల బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పి సదానందం,జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి టి రాజన్న సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి నీ గెలిపించి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

మక్తల్ ఏమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నారాయణ పేట అక్టోబర్ 11:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తెచ్చిన గ్యారంటీ లు గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నిలదీయాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి కాంగ్రెస్ ను బొందపెట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఎమ్మెల్సీ ఎన్నికల మక్తల్ ఇంఛార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి పిలుపు నిచ్చారు,ఆదివారం నర్వ మండల కేంద్రం లో బీజేపీ పార్టీ మండల అధ్య క్షులు అజిత్ సింహరెడ్డి ఆధ్వర్యంలో ఏమ్మెల్సీ ఎన్ని కల సన్నాహక సమావేశం నిర్వహించారు, ఈ సంద ర్భంగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతంగాని 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి 6 గంటలు కూడా నిరంతరం సరఫరా చెయ్య లేక రైతంగాని పూర్తిగా నిర్వీర్యం చేశారని విమ ర్శించారు, తౌలం బంగారం అని అర్ద తౌలము కూడా ఇవ్వలేదని, 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పి 2వెలు ఇవ్వడానికి ఆపాసోపాలు పడుతున్నారని విమర్శిం చారు, మహిళలకు 2500 రూపాయలు పథకం ఊసే లేదని అన్నారు, పట్టభ ద్రుల ఓటు నమోదు చేయించి బీజేపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పని చెయ్యాలని పిలుపుని చ్చారు, ఈ కార్యక్రమం లోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు లలిత, ఏమ్మెల్సీ సహ ఇంచార్జి లు జయానంద్ రెడ్డి, జిందే జ్యోతి, శ్రీనివాస్, టేలీకం మెంబెర్ నీరజ్,జిల్లా నాయకులు కనకరాజ్, మల్లేష్, చాకలి బొజ్జ న్న,వివిధ మండలాల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, నల్లే నర్సప్ప, రాంపురం నర్సింహ,నర్సింహ రెడ్డి, లావణ్య, మమత, యువ మోర్చా నాయకులు సుమంత్, దండు రాఘు వేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్నదానం'



నారాయణపేట అక్టోబర్ 11 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా ఆదివారం 102 రోజు కొనసాగింది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది. లయన్ హరినారయన భట్టాద్,గోవింద్ పసారీ,ఆధ్వర్యంలో అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్తా,సెంటర్ చౌక్ ,హనుమాన్ మందిర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జంగల్ సఫారీ మారథాన్ రేసు..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధ (లోకల్ గైడ్) :** తెలంగాణ అటవీ శాఖ,గ్రీన్ సెక్యూర్ ఫౌండేషన్ లు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన దేశీయ స్థాయి తొలి ఫారెస్ట్ సఫారీ మారథాన్లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన 30కె,10కె,5కె రన్నింగ్ కార్యక్రమాన్ని ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు,మంచిర్యాల శాసనసభ్యులు,జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,డైరెక్టర్ శాంత రామ్ లు మంచిర్యాల నియోజకవర్గంలోని జంగల్ సఫారీ ఎసీసీ క్వారీ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణాన్ని పరిరక్షించే అంశంపై అందరికీ తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన అటవి శాఖ అధికారుల సేవలు అభినందనీయం అన్నారు.అడవుల అందాలను పరిచయం చేస్తు,ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మారథాన్ నిర్వహించడం ద్వారా భావితరాలకు అడవుల వల్ల కలిగే ఉపయోగం తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీల్లో రాజేష్ ప్రతిభ



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలలో భాగంగా రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీలలో జి రాజేష్ బాబు ద్వితీయ స్థానంలో రాణించారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల జిల్లా పరిషత్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ఆయన రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు పట్టణ ప్రముఖులు క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

## రాఖిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 6 లో ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశర్యాలతో వర్ధిల్లాలి.**

**విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఐతగోని సైదులు గౌడ్.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** నల్లగొండ పట్టణం 32వ డివిజన్ రాక్ హిల్స్ కాలనీలో రోడ్ నెంబర్ 6 లో దుర్గామాత విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దివ్యదర్శనం చేశారు. కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఐతగోని సైదులు గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో రాక్ హిల్స్ కాలనీ లో గత 15 సంవత్సరాలుగా, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. దుర్గా దేవి ఆశీస్సులు అనుగ్రహంతో రాక్ హిల్స్ కాలనీ మరియు నల్గొండ నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆ అమ్మవారి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు కలగాలని, రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో విరజిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బోడ రాములు. చిక్కుల అంజయ్య, వెంకట నరసింహ చారి, అయితగొని శ్రీనివాస్, చికిలంబట్ల శ్రీనివాస్, నిరంజన్ ఎర్రబోతు అంజిరెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, మూడు దొడ్ల విజయ్ కుమార్, దయాకర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, శంకర్, రామకృష్ణ, భాస్కర్, హరి, శ్రీహరి, దిలీప్ ,భార్గవ్ పురం రాంబాబు, నాగార్జున రెడ్డి, నరేందర్ ,మాధవన్, వెంకటేష్, అనుముల భరత్ కుమార్ ఉమా సంధ్యారాణి, శ్రీదేవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

'-నల్లగండ్ల గ్రామానికి చెందిన 100 మంది యువత బీఆర్ఎస్ లో చేరిక

-కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఊపు వచ్చింది. గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నల్లగండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువత ఘనంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమక్షంలో, నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ యువతకు ఇస్తున్న ప్రోత్సాహంతో నల్లగండ్ల గ్రామ యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. యువత శక్తి పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని, వారికి పార్టీలో సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ.. సాయిబాబా నాయకత్వంలో, రాగం జంగయ్య యాదవ్ సహకారంతో నల్లగండ్ల అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నం రాజు, భిక్షపతి యాదవ్, శంకరి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సాయికుమార్, కిషోర్, సాయి శివ, విలాష్, మహేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**ఎస్పీ డాక్టర్ జి. వినీత్**



**నారాయణపేట అక్టోబర్ 11:** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, అధికారులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా పరిధిలో మొత్తం 226 దుర్గామాత విగ్రహాల ను ఏర్పాటు చేయడం జరి గిందని అట్టి నేపథ్యంలో ప్రజలంతా ఉత్సవాలను శాంతియుత వాతావ రణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచిం చారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి దుర్గామాత మండపం వద్ద నిర్వాహకులు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ, కనీసం ఇద్దరు బాధ్యతగల వ్యక్తులు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ పాయింట్ బుక్స్‌లో పోలీసులు తనిఖీల వివరాలు నమోదు చేసే సమయంలో నిర్వాహకులు సహకరించా లని కోరారు. మండపాల వద్ద వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమా నాస్పదంగా లేదా అపరిచి త వ్యక్తులు సంచరిస్తు న్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీ సులకు సమాచారం అందించాలని తెలిపారు. మండపాలు, కాలనీల పరి సర ప్రాంతాల్లో నిరంతర పోలీస్ పెట్రోలింగ్, బందో బస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.దుర్గామాత దర్శనానికి వచ్చే భక్తులకు, ముఖ్యంగా మహిళలు, యువతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన క్యూలై న్లు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. మండ పాల వద్ద విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా చూసుకోవాలని, షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమా దాలు జరగకుండా ముంద స్తు జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. అగ్నిప్రమా ద నివారణలో భాగంగా ప్రతి మండపం వద్ద రెండు బకెట్ల నీరు, రెండు బకెట్ల ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించా రు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో టపాసులు కాల్చడం నిషేధమని, డీజే లకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. తక్కువ శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లను మాత్రమే వినియోగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాత్రి 10 గంటలలోపు లౌడ్‌స్పీకర్లను పూర్తిగా నిలిపివేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో మతప రమైన మనోభావాలను దెబ్బతీసేలా, ఇతరులను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడం, అనవసరమైన సమా చారాన్ని షేర్ చేయడం చేయరాదని ఎస్పీ హెచ్చ రించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమ య్యే అసత్య, నిరాధార వార్తలను ప్రజలు నమ్మ వద్దని, వాటిని ఇతరులకు పంపించవద్దని సూచిం చారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంటుందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్ర తే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదు రైనా, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే డయల్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు, వాలంటీర్లు పోలీస్ శాఖకు సహకరించి దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.

# నియోజకవర్గాన్ని విద్యా వైద్యానికి హబ్ గా మారుస్తాం....

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల నియోజకవర్గాన్ని విద్య,వైద్యంకు హబ్ గా మారుస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.ఆదివారం కాలేజ్ రోడ్ లోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఆర్ టి సి బస్టాండ్,విశ్వనాథ ఆలయం పునర్నిర్మాణం నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుర ప్రముఖుల వీక్షణం కోసం ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాల ఆర్ టి సి డిపోను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని తెలిపారు.అదేవిధంగా సుమారు 30కోట్లతో అన్ని హంగులతో బస్టాండ్ నిర్మిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుతం 9ఉన్న ప్లాట్ ఫామ్స్ నవీనకరణలో భాగంగా18నిర్మించనున్నట్లు తెలిపారు.విశ్రాంతి గదులు, మినీ థియేటర్,షాపింగ్ మాల్ తదితర సౌకర్యాలు ప్రయాణీకులకు కల్పించనున్నామని తెలిపారు.అంతేకాకుండా పట్టణంలోని పురాతన విశ్వనాథ ఆలయాన్ని పునర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవాదాయ శాఖ వాస్తుశిల్పి స్థపతి సూచనల మేరకు దేవాలయ నిర్మాణం జరుగుతుందన్నారు.పుష్కరాల వరకు శివుడి ఆలయం పూర్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మాఫీ

సింగరేణిలో కార్మికులకు ఆదాయపు పన్ను మాఫీ చేయాలన్న తన విన్నపాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.అధికారులకు ఆదాయం పన్నును యాజమాన్యం ఎలా భరిస్తుందో కార్మికులకు అదే వర్తింపచేయాలని కోరిక మేరకు ఆమోదం లభించిందని తెలిపారు.మెడికల్ బోర్డు కొత్తగూడెంలో కాకుండా ఏరియాల వారిగా ఏర్పాటు చేసి అదే రోజు రిజల్ట్ విడుదల చేస్తే అవినీతికి ఆస్కారం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మంచిర్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్లు రామగిరి బానేష్,అక్కల వెంకటేశ్వర్లు, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ గుండ సుధాకర్,లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు సర్పంచ్ నలిమెల రాజు,లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ,గడ్డం త్రిమూర్తి,సింగిల్ విండో చైర్మన్లు, నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,దేవేందర్ రెడ్డి,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి**



**ఖమ్మం/తిరుమలాయపాలెం, అక్టోబర్ -11: లోకల్ గైడ్:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి తెట్టెలపాడు గ్రామంలో తెట్టెలపాడు నుండి బీరోలు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన, సుబ్లేడ్ గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇది ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం పేదవాళ్ళకి మంచి చేయాలని, పేదవాళ్ళకి అండదండలుగా ఉండాలని, పేదవాడి కుటుంబం కూడా చిరునవ్వులతో ఎప్పుడూ జీవించాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను ఈ 33 నెలల్లో మీ గుమ్మానికి చేర్చిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు బోనస్‌గా క్వింటాలుకు 500 రూపాయలు, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుతో పాటు, పెద్దోళ్ళు తినే సన్నబియ్యం బువ్వ నా పేదింటి ఆడబిడ్డ తినాలని సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకి కోటి మందిని కోటీశ్వరులను చేయాలని, ఈ 33 నెలల్లోనే 72,000 కోట్ల రూపాయలు సున్నా వడ్డీకి ఇచ్చే కార్యక్రమం అమలు చేశామన్నారు. పెద్దోళ్ళ పిల్లలు చదివే స్కూళ్లకు దీటుగా ఇంటర్నేషనల్ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేద పిల్లలు చదివే స్కూళ్లలో 40 శాతం డైట్ ఛార్జీలు, ఆడపిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలు 20 0 శాతం పెంచామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు ఇచ్చామని, రెండో విడత రెండున్నర లక్షల ఇళ్లు ఇస్తూ, హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు, రమారమి అన్నీ కలిపి 8 లక్షల ఇళ్లు, 40 వేల కోట్ల రూపాయలు రెండు విడతల్లో నిరుపేద కుటుంబాలకి ఇల్లు కట్టించాలనే తాపత్రయంతో ఈ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. రెండుసార్లు ఇళ్లు ఇచ్చాం, మా దగ్గర డబ్బులు అయిపోయినాయి, ఇక ఇవ్వము అనేది లేదని, మూడోసారి, నాలుగోసారి ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవాళ్లకి నాలుగు విడతల్లో 5 లక్షల రూపాయలు ఉచితంగా ఇచ్చేది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే నని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు, ఏ పార్టీ అని, ఏ కులమని, ఏ మతమని అడగమని, చివరికి ఇల్లు ఇస్తే రేపు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తావా అని కూడా అడగమని అన్నారు.



ఒక్క ఇళ్ల కార్యక్రమే కాదు, పేదవాళ్ళ పక్షపాతంగా ఇంకా రాబోయే కొన్ని రోజుల్లో చెప్పిన ప్రతి మాటని పేదింటి ఆడబిడ్డకి ఈ ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి అన్నారు. ఆసరా పెన్షన్ కానీ, పేదింటి ఆడబిడ్డలకు ఇవ్వాల్సినవి వందకు వంద శాతం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ డబ్బుని పేదింటి ఆడబిడ్డలకి పంచుతామని మంత్రి అన్నారు. ఎల్నినో ప్రభావం ఒక్క తెలంగాణ రాష్ట్రానికో, భారతదేశానికో కాదని, ప్రపంచవ్యాప్తంగా రాబోయే కొద్ది నెలలు కరెంటుతో పాటు నీటి తాగునీరు సమస్య కూడా రాబోతుందన్నారు. రైతన్నలు మొదటి పంట వేసుకున్నారని, ఎంత ఖరీదైనా కరెంటును కొని వేసిన పంటను నష్టపోకుండా, ఎండిపోకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. రెండో పంట వేయడానికి నీళ్లు లేవని, 15 రూపాయలకు యూనిట్ చొప్పున కొందామన్న కరెంటు దొరకటం లేదని తెలిపారు. రైతన్నలు అర్థం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా రెండో పంటను వేయొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పంటని ఏది ఏమైనా పండించే కార్యక్రమం చేస్తామని, రెండో పంట వేసి కరెంటు లేక, నీళ్లు లేక రైతన్నలు ఇబ్బంది పడొద్దని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో శ్రీరామ్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సర్పంచ్ లు నర్సమ్మ, స్వాతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట: హరీష్ రావు

**ఎస్ఐఆర్ పేరుతో కోట్ల ఓట్ల తొలగింపునకు**

**కేంద్రం కుట్ర: హరీష్ రావు**

**కులమతాలకు అతీతంగా అందరికీ సమన్యాయం**

**చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం**




**సిద్దిపేట:** ఎస్ఐఆర్ పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కోట్లాది ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. జిల్లా పదేళ్ల పండుగ సందర్భంగా బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటర్ల జాబితా అంశంపై ఢిల్లీలో యువత శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ఆందోళనలను అడ్డుకునేందుకు కర్ఫ్యూ విధించడంతోపాటు రైల్వే, మెట్రో, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని హరీష్ రావు ఆరోపించారు. యువతను భయపెట్టి వెనక్కి పంపగలరేమో కానీ వారి మనసుల్లో ఉన్న బాధను ప్రధాని మోదీ తొలగించలేరని వ్యాఖ్యానించారు. సిద్దిపేటలో ఒక్క ముస్లిం ఓటు కూడా తొలగిపోకుండా కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కేసీఆర్ హయాంలో మైనార్టీలకు ప్రాధాన్యం**

కేసీఆర్ పదేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని హరీష్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల కోసం ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 204 టీమ్రీస్ పాఠశాలలను ఏర్పాటు చేసి ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య అందించేందుకు చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్య కోసం ఓవర్సీస్ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.ముస్లిం మైనార్టీలకు డిప్యూటీ సీఎం, హోంశాఖ మంత్రి వంటి కీలక పదవులు ఇచ్చి రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ మంత్రి పదవి ఇవ్వడంపైనా ఆయన వ్యాఖ్యలు చేశారు. పేదలకు అండగా నిలిచాం తాను ప్రతి సంవత్సరం తన సొంత జీతం నుంచి పదిమంది నిరుపేద ముస్లింలను ఉమ్రా యాత్రకు పంపిస్తున్నానని హరీష్ రావు తెలిపారు. సిద్దిపేటలోని ఇన్సాన్‌పల్లి పరిధిలో మూడు ఎకరాల భూమిని సొంత నిధులతో కొనుగోలు చేసి, బోరు మోటారు, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అందించినట్లు చెప్పారు. సిద్దిపేటలో సుమారు 700 మంది నిరుపేద ముస్లింలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి రంజాన్ మాసంలో స్నేహితుల సహకారంతో 4 వేల మంది నిరుపేద ముస్లింలకు జకాత్ పేరిట నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు.

**మతసామరస్యాన్ని కాపాడాలి**

స్వార్థ రాజకీయాల కోసం కులమతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హరీష్ రావు సూచించారు. సిద్దిపేటలో కొనసాగుతున్న హిందూ--ముస్లిం భాయ్ భాయ్ సంప్రదాయాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగేలా పార్టీ కార్యకర్తలు ప్రజలకు సేవలందించాలని కోరారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## పారదర్శకతకు జవాబుదారితనానికి నిదర్శనంగా నిలిచిన సమాచార హక్కు చట్టాన్ని నల్లగొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛందంగా సమాచారాన్ని వెల్లడించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్ కు

అభినందనలు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పారదర్శకతకు, జవాబుదారితనానికి నిదర్శనంగా నిలిచిన సమాచార హక్కు చట్టాన్ని నల్గొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడమే కాకుండా, సమాచార హక్కు చట్టం 4 (1) బి కింద స్వచ్ఛందంగా సమాచారాన్ని వెల్లడించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,ఇటీవల రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం నల్గొండలోని ఇందిరా భవన్ వద్ద శాలువా, పూలమాలతో సత్కరించారు. సమాచార హక్కు చట్టాన్ని నల్గొండ జిల్లాలో బాగా అమలు చేసి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చినందుకుగాను ఆయన జిల్లా కలెక్టర్ ను అభినందించారు.

## కనకదుర్గమ్మ పూజలో ఇమ్మడి తిరుపతిరావు

నవరాత్రి పూజలు భక్తిభావానికి ప్రతీకలు.. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలి



**కారేపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.గ్రామంలో అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో పవిత్రమైన విషయమని ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. అమ్మవారి పూజలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చి, పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామస్థులందరూ కనకదుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందాలని ఆయన కోరారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో బీసీ కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## దుర్గాదేవి నవరాత్రి మాలాధారణ నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 11 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి: గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆలయంలో ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మాలాధారణ, కండువా ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు నెమలి నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో దాదాపు 70 మంది భక్తులకు మాలాధారణ, కండువా ధారణ చేయించారు. ఈ కార్యక్రమం అమ్మవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. భక్తులు అమ్మవారిపై భక్తిని చాటుకుంటూ నవరాత్రి దీక్షను భక్తిశ్రద్ధలతో కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దండేబోయిన సంజీవ్ మాట్లాడుతూ, అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరి సహకారంతో ఐకమత్యంగా నిర్వహిస్తున్నామని, భక్తులందరికీ శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## షాద్ నగర్ గోర్ మేలో మాత్రో సభ విజయవంతం

షాద్‌నగర్‌లో గిరిజన గర్జన.. రాజ్యాధికారమే లక్ష్యం.

లంబాడీ భాషకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని డిమాండ్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ పట్టణంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థాయి 'గోర్ మేలో మత్రో సభ' ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు నాయక్ గిరిజనులను ఉద్దేశించి ప్రసంగించారు.గిరిజనుల అభ్యున్నతి కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం తమ వాటా దక్కించుకోవాలంటే రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. లంబాడీ భాషను అధికారికంగా గుర్తించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.ఏళ్ల తరబడి గిరిజనుల అభ్యున్నతి వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాజ్యాధికారం సాధించడం ద్వారానే తండాలను అభివృద్ధి చేసుకోగలమని అన్నారు. గిరిజనులు చైతన్యంతో ఏకతాటిపైకి రావాలని, తమ హక్కుల కోసం గళమెత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్చంద్ నాయక్ ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్ సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు భూక్య చిన్న బాబు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మంగులాల్ నాయక్, సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ కుందేలు కుంట సర్పంచ్ లక్ష్మీ లక్ష్మణ్ నాయక్ సర్పంచ్ రవి నాయక్ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు ఇతర నాయకులు సేవాలాల్ సేన నాయకులు, కార్యకర్తలు, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోదీ సర్కారు పతనం తప్పదు: డీసీసీ అధ్యక్షురాలు పారిజాత

ఓట్ల చోరీపై ప్రజా తిరుగుబాటు

సోమవారం ఢిల్లీలో ఇండియా కూటమి మహా ధర్నా



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబరు 11:** ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, రాజ్యాంగంపై దాడి చేస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి పతనం తప్పదని డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. దేశంలో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజా తిరుగుబాటు మొదలవడంతో కేంద్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా నిర్బంధకాండకు పాల్పడుతోందని విమర్శించారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. ఓట్ల చోరీ ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి ప్రతి భారతీయుడు మద్దతుగా నిలవాలని కోరారు. జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఎన్నికల ప్రధాన అధికారి ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని పారిజాత అన్నారు. అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని నిరసనలను అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేసి, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేసే వరకు ఇండియా కూటమి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓట్ల చోరీ ద్వారా అధికారాన్ని కొనసాగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించిన ఆమె.. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.

# తీదేడులో సర్పంచ్ స్వప్న రెడ్డి ప్రత్యేక పూజలు - గ్రామ సుభిక్షం కోసం అమ్మవారిని వేడుకున్న సర్పంచ్

తీదేడులో ఘనంగా దుర్గా నవరాత్రి పూజలు



**చింతపల్లి అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** ప్రతి ఒక్కరు దుర్గా మాత ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. దుర్గామాత నవరాత్రుల పవిత్ర సందర్భంగా తీదేడు గ్రామంలోని రామాలయంలో గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దుర్గామాత నవరాత్రులు మహిళా శక్తికి, ధర్మానికి, ధైర్యానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం, సేవాభావం, సమాజం పట్ల బాధ్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పనే కాదు, ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం, ప్రతి యువతలో భవిష్యత్తుపై ఆశ, ప్రతి పేద కుటుంబంలో భరోసా కల్పించడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా, అందరినీ కలుపుకొని తీదేడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తమని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం ద్వారా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సహకారం, పెద్దల ఆశీస్సులు, యువత భాగస్వామ్యంతో తీదేడు గ్రామ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు. దుర్గామాత కృపాకటాక్షాలతో తీదేడు గ్రామం సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని, గ్రామ ప్రజల ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ దుర్గామాత నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, గ్రామ పాలక వర్గ సభ్యులు, దుర్గమ్మ మాల ధారణ భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా 'జయహో కూచిపూడి' వేడుకలు

వెంపటి చినసత్యం జయంతి సందర్భంగా నృత్య ప్రదర్శనలు..

ప్రముఖులకు సత్కారాలు

**హైదరాబాద్, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు పద్మభూషణ్ డా. వెంపటి చినసత్యం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఆదర్శనగర్ బిర్లా సైన్స్ మ్యూజియంలోని భాస్కర ఆడిటోరియంలో ఆదివారం 'జయహో కూచిపూడి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నృత్య కళాకారులు, నాట్య గురువులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.కూచిపూడి నృత్య కళను ప్రోత్సహించడం, యువతలో భారతీయ శాస్త్రీయ కళల పట్ల ఆసక్తిని పెంపొందించడం, కళాకారుల ప్రతిభకు గుర్తింపు తీసుకురావడం లక్ష్యంగా ఈ









వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ నృత్య బృందాలుతమప్రదర్శనలతోప్రేక్షకులనుఆకట్టుకున్నాయి. నృత్య గురువులు, శిష్యులు సంప్రదాయ నృత్య రీతులను ప్రదర్శించి కూచిపూడి కళా వైభవాన్ని చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదరగుప్తహాజరయ్యారు.ప్రత్యేకఆహ్వానితురాలిగా మిస్ గార్జియస్ ఇండియా--2026 విజేత, ఆరా అలయన్స్ సీఈఓ, వ్యవస్థాపకురాలు అలీసియా జోసెఫ్ లాంగ్ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా జబర్దస్త్, సినీ రంగాల్లో గుర్తింపు పొందిన నటుడు నేహాంత్ మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అలీసియా జోసెఫ్ లాంగ్‌ను, నటుడు నేహాంత్ మోహన్‌ను కోలేటి దామోదర గుప్త, గ్లోబల్ ఈవెంట్స్ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు, దైవజ్ఞ శర్మ తదితరులు ఘనంగా సత్కరించారు. కళలు, సంస్కృతి రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ఈసందర్భంగా పలువురు పేర్కొన్నారు. మచిలీపట్నంలోని శ్రీ జగత్పూర్ణ నృత్యాలయం నృత్య గురువు దేవి శ్రుతి, హైదరాబాద్ మల్కాజిగిరిలోని ఏ1 డాన్స్ జోన్ కొరియోగ్రాఫర్ ఆశ్రితతో పాటు నృత్యాంజలి డాన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సరోజ చంద్రలేఖ, సిరి నృత్యాలయానికి చెందిన ఎ. శ్రీదేవి, కళారంజని డాన్స్ అకాడమీకి చెందిన రేధి బిల్లకంటి తదితర నృత్య గురువులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ రికార్డుల నమోదు సంస్థలతో అనుబంధంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించి, అర్హులైన పాల్గొనేవారికి ప్రశంసాపత్రాలు అందించే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. క్లాసికల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, వరల్డ్ స్టార్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.'యువతకు జయము.. రైతుకు జయము.. కళాకారునికి జయము' అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల ప్రాధాన్యతను చాటిచెప్పాయి. వెంపటి చినసత్యం వంటి మహనీయుల కళా వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# 134 గ్రామాల్లో స్వచ్ఛ జలధార పూర్తి

ప్రజారోగ్య పరిరక్షణే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

రెండు రోజుల్లో కల్వకుర్తి మండలంలో మూడో విడత ప్రారంభం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబరు 11:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమం తలకొండపల్లి, వెల్దండ మండలాల్లో విజయవంతంగా పూర్తయిందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. రెండు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీల పరిధిలో 134 గ్రామాల్లో నీటి ట్యాంకులను ప్రత్యేక యంత్రాల సహాయంతో శుభ్రపరిచినట్లు వెల్లడించారు. తలకొండపల్లి మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో 65 గ్రామాల్లో, వెల్దండ మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 69 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు.

### ప్రత్యేక యంత్రాలతో ట్యాంకుల శుభ్రత

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత, పారిశుద్ధ్యం ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమని రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల ద్వారా ట్యాంకుల లోపలి భాగాలను శుభ్రపరిచే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్షేత్రస్థాయిలో ఉపయోగకరమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

### కల్వకుర్తిలో మూడో విడత ప్రారంభం

మరో రెండు రోజుల్లో కల్వకుర్తి మండలంలో స్వచ్ఛ జలధార కార్యక్రమం మూడో విడతను ప్రారంభించనున్నట్లు రాఘవేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ విడతలోనూ గ్రామాల్లోని నీటి ట్యాంకులను ప్రత్యేక యంత్రాలతో శుభ్రపరిచి, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి, ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని గ్రామాలకు సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు.

### ఫౌండేషన్ సభ్యుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమాల్లో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, తల్లోజు రఘు, యాదవ్, యాదయ్య, కాలే మహేష్, శ్రీపతి, శేఖర్, విజయ్ కుమార్, నాగిళ్ల శివ, శ్రీను, మల్లేష్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎల్ నినో ప్రభావం సహజ వాతావరణ ప్రక్రియ – దానిని కాంగ్రెస్ కు అంటగట్టడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం

ఎల్ నినో ప్రభావ పరిస్థితులకు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

– పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, అక్టోబర్ 11 – లోకల్ గైడ్ :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చెగురి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు పోతుగంటి శంకర్ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావ పరిస్థితులకు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా రైతులందరు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల భారతదేశానికి వర్షాలు తెచ్చే నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయని, దీని ఫలితంగా దేశవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. వర్షాలు సకాలంలో పడకపోవడం వల్ల జలాశయాలలో నీటి మట్టాలు తగ్గి తీవ్ర వర్షాభావం లేదా కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎల్ నినో అనేది సహజ వాతావరణ పరిస్థితులకు సంబంధించిన ప్రక్రియ అని, దాని ప్రభావానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేస్తూ బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తున్నారని, అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేశారని గుర్తుచేశారు. పంటలకు గిట్టుబాటు ధర, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి చర్యలతో రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రైతులందరికి మరియు అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి పరిణామాలను కూడా రాజకీయాలకు వాడుకోవడం బీఆర్ఎస్ నాయకుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. తమ పాలనలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు ఎదుర్కొన్న కష్టాలకు ఎంతవరకు పరిష్కారం చూపారని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఏ మేరకు న్యాయం చేశారని బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఎల్ నినో వంటి వాతావరణ పరిణామాలకు ఒక ప్రభుత్వాన్ని నిందించడం కంటే, వాటి ప్రభావం వల్ల రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చ జరగాలని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బిచ్యా నాయక్, జగన్ గౌడ్, జవహర్ లాల్ నాయక్, రాజు గౌడ్, రవీందర్, వార్డు సభ్యులు విజయ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్, మహేష్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## కొంగరకలాన్‌లో ఘనంగా దుర్గామాత ఉత్సవాల ప్రారంభం

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్



**ఇబ్రహీంపట్నం / ఆదిభట్ల అక్టోబర్ 11( లోకల్ గైడ్ )** : శంషాబాద్ జోన్, ఆదిభట్ల పరిధిలోని కొంగరకలాన్ శివాలయం సమీపంలో వెలసిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 27 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల మొదటి రోజు విగ్రహ దాత, బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ... కనకదుర్గ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. భారతీయ సంస్కృతి, భక్తి సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ, 27 ఏళ్లుగా నిర్విరామంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, వనం శ్రీనివాస్, కొల్లోజు విజయభాస్కర్ చారి, లక్కరాజు శ్రీనివాసరావు, చంద్రశేఖర చారి, రుద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేష్ తండ్రి రామయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ వేముల నర్వ గ్రామానికి వెళ్లి మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగల్ల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్ అప్పా, మాజీ అధ్యక్షులు గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, సీఐటీయూ నాయకులు రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేందర్, మనోహర్, రావుల పెంటయ్య, లింగం పాల్గొన్నారు. అలాగే సర్పంచులు బోధునంపల్లి నగేష్, పట్టవానిగూడ సర్పంచ్ భాస్కర్ నాయక్, కొండారెడ్డిపల్లి ఆనంద్, ఆల్వాల్ సురేష్ రెడ్డి, వేముల నర్వ సువర్ణ నర్సింహా, దేవునిగుడి తండా సుజాత హనుమంతు, వెంకమ్మగూడ అశోక్, కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనాథ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, సీనియర్ నాయకులు తుమ్మల గోపాల్, ప్రకాష్, కోదూరు రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రూప్లా నాయక్, అంజయ్య, కుమార్, రాఘవేందర్, మల్లేష్, దర్శన్, యాదగిరి, కిషన్‌తో పాటు ఇతర గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కి బయలుదేరి వెళ్లిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఏఐసీసీ ఆదేశాలతో ఢిల్లీ ధర్నాలో పాల్గొనేందుకు బయలుదేరిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

సోమవారం ఢిల్లీలో జరిగే ధర్నాలో పాల్గొనాలని కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఏఐసీసీ ఆదేశాల మేరకు సోమవారం ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ బయలుదేరి వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మధుసూదన్ రెడ్డి, మేడిపల్లి సత్యం తదితర ప్రజాప్రతినిధులు ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు కూడా ఢిల్లీ ధర్నాలో పాల్గొననున్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేయనున్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి.. జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జ్యోతి

ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా రెండవ రోజు బతుకమ్మ సంబరాలు

సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అటుకుల బతుకమ్మ వేడుకలు





**ఖమ్మం, అక్టోబర్- 11: లోకల్ గైడ** :తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా ఖమ్మం కలెక్టరేట్‌లో ఆదివారం రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆనందోత్సాహాల మధ్య నిర్వహించే బతుకమ్మ వేడుకలు సామాజిక ఐక్యతను, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎల్లమ్మ తోటలో వైభవంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు

జగ్గరి రత్నా రెడ్డి - వెంకట్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు ఎల్లమ్మ తోటలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తిపరవశంలో ఎల్లమ్మ తోట నవరాత్రుల సందర్భంగా ఎల్లమ్మ తోటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని దర్శించుకోవడానికి స్థానిక భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వికారాబాద్ మున్సిపాలిటీ ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించగా, భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల జైకారాలు, డప్పు చప్పుళ్లు, అమ్మవారి నామస్మరణతో ఎల్లమ్మ తోట ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆదర్శంగా నిలిచిన అన్నదాన కార్యక్రమం మొదటిరోజు "అన్నదాతా సుఖీభవ" అనే నానుడిని నిజం చేస్తూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగ్గరి రత్నా రెడ్డి - వెంకట్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కులమతాలకు అతీతంగా ఆలయానికి వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికీ కడుపునిండా ప్రసాదం అందించారు సేవాభావానికి నిదర్శనం : అమ్మవారి సేవలో తరిస్తూ, తోటి మానవుల ఆకలి తీర్చడం కన్నా మిన్నయిన పుణ్యకార్యం మరొకటి లేదని నిరూపిస్తూ రత్నా రెడ్డి, వెంకట్ రెడ్డి దంపతులు తోటి భక్తులకు ఆదర్శంగా నిలిచారు. భక్తుల కష్టాలు కడతేర్చే 'అమ్మ' మహిమ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవిని విశ్వసించిన భక్తులకు అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి సుఖశాంతులు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నవరాత్రులలో దేవిని స్మరిస్తూ, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం వల్ల అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహం సమాజానికి, సేవ చేసిన కుటుంబానికి లభిస్తుందని వేదపండితులు తెలిపారు. ఎల్లమ్మ తోటలో అమ్మవారి దివ్య కృపతో నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జగ్గరి రత్నా రెడ్డి,వెంకట్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈషా హాస్పిటల్ డాక్టర్ భారత్ రెడ్డి డాక్టర్ సుస్మిత రెడ్డి వికారాబాద్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## .గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి,రాష్ట్ర యూత్ సెక్రటరీ రత్నం ప్రదీప్,గ్రామ సర్పంచ్ జుగుణక రాధ,ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య లు ముఖ్య అతిధులుగా పాల్గొని నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని,నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి వస్తే గ్రామస్థులకు పాలన మరింత చేరువవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 11 లోకల్ గైడ్:** కామారెడ్డి జిల్లా పట్టణంలోని గాంధీ నగర్లో గల ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం వాసవి సేవాదళ్ అధ్యక్షులు మహంకాళి విజయ్, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ రిజినల్ చైర్మన్ గౌరీ శంకర్, పాతశివ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య అభివృద్ధి కమిటీ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ముందస్తుగా కామారెడ్డి పట్టణ ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అభివృద్ధి కమిటీ సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి రమణ, ప్రధాన కార్యదర్శి నంగునూరి వెంకటేశం, ఉపాధ్యక్షులు ఎనిశెట్టి శ్రీనివాస్, ఎర్రం నాగరాజు, వెంకటరాజు, సహాయ కార్యదర్శిలు బాలరాజు, మురికి రాజు, తృప్తి అనిల్, పాత ధర్మరాజు, లాబిశెట్టి శ్రీనివాస్, దోమకొండ రామకోటి, పసునూరి వెంకటరాజు, ఆర్యవైశ్య అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నారాయణపేట అక్టోబర్ 11: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వివిధ మండపాలవారు ఘనంగా ప్రారంబించారు. అమ్మవారి విగ్రహాన్ని భజన కీర్తనలతో ఊరేగించి మండటంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సారి పట్టణంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ భారీగా చేశారు. గతంలో 5,6 విగ్రహాలు ప్రతిష్ఠిత చేస్తే ఈ సారి 35 అమ్మవారు విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రధానంగా యువకులు అమ్మ దుర్గమ్మ మాలా ధారణ చేసి నిష్ఠతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఊరేగింపులో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుని భక్తిని పెంపొం దించాలని కోరారు.

## ఉద్యోగిని పరామర్శించిన నాతరి స్వామి



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలంలోని బెల్లంపల్లి ఇరిగేషన్ శాఖలో లష్కర్ గా విధులు నిర్వహిస్తున్న కన్నాల గ్రామపంచాయితీ నివాసి కుష్నపల్లి శ్రీనివాస్ ను టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. డాక్టర్ తో ఆయన ఆరోగ్య పరిస్థితిపై చర్చించి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## నల్లగొండలో శ్రీ మేఘా హౌసింగ్ కాలనీ ఘనంగా ప్రారంభం.







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** నల్లగొండ జి.వి. గూడెం, మేళ్లదుమ్మలపల్లి రోడ్డులో రాయల్ శ్రీ మేఘా హౌసింగ్ కాలనీ ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలతో బుకింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బషీర్, , అజీమ్ ముద్దిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో నల్లగొండ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు, ఈ లేఅవుట్ డి టి సి పి మరియు ఆర్ ఇ ఆర్ ఏ అప్రూవ్డ్ ప్రాజెక్ట్ అని, ఎల్ పి నెంబర్: 0106/జి పి/ఎస్ డబ్ల్యూ డి ఎల్/2026/ఎన్ ఏ ఎల్ జి తో 100% వాస్తు ప్రకారం అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వెంచర్ లో ప్లాట్లు, ఇండ్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక వసతులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దుతున్నామని, తక్కువ ధరలో మంచి ఇన్వెస్ట్మెంట్ అవకాశం అని తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలలో ఉద్యమకారులకు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 11 లోకల్ గైడ్ మా :** తెలంగాణ సాధనలో అధికార వికేంద్రీకరణ ఒక ప్రధాన ఆశయమని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు, కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ జిల్లా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ కారులు, న్యాయవాదులు , డాక్టర్లు, విద్యార్థి నాయకులు, జర్నలిస్టులు కళాకారులను మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, హనుమంతు షిండే లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంకే ముజీబుద్దీన్ లు శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకులు కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు మేరకు అన్ని నూతన జిల్లాలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యంగా కోసం 10 జిల్లాలను 33 జిల్లాలు చేసి అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు కట్టించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## భూదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నారాయణపేట అక్టోబర్ 11:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు ఆదివారం శ్రీ భూదేవి రూపంలో దర్శన నిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# ఆఫ్రికా తీరంలో పెను విషాదం.. పడవ ప్రమాదంలో 109 మంది మృతి

**ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా**

**ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం**

**మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన**

**80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం**



ఆఫ్రికా తీరంలో పెను విషాదం చోటుచేసుకుంది. మెరుగైన భవిష్యత్తు కోసం వలస వెళుతున్న వారి జీవితాలు సముద్రంలో కలిసిపోయాయి. సుమారు 350 మందితో ప్రయాణిస్తున్న ఒక పడవ బోల్తా పడిన ఘటనలో 109 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 15 మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 116 మందికి పైగా గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) ఆదివారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 8-9 మధ్య రాత్రి సమయంలో జిబౌటి నుంచి యెమెన్‌కు వలసదారులతో ఈ పడవ బయలుదేరింది. జిబౌటిలోని ఒబాక్ పోర్ట్ పట్టణానికి ఉత్తరాన ఉన్న గుహెరే సమీపంలోకి రాగానే పడవ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 109 మృతదేహాలను వెలికితీశారు. వీరిలో 52 మంది పురుషులు, 42 మంది మహిళలు, 15 మంది చిన్నారులు (తొమ్మిది మంది బాలికలు, ఆరుగురు బాలురు) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదం నుంచి 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడగా, వారందరూ ఇథియోపియా జాతీయులని ఐఓఎం తెలిపింది. వీరిలో 64 మందికి ఒబాక్‌లోని తమ మైగ్రెంట్ రెస్పాన్స్ సెంటర్‌లో ఆశ్రయం కల్పించి, అవసరమైన సహాయం అందిస్తున్నట్లు పేర్కొంది. జిబౌటియన్ అధికారులు గల్లంతైన వారి కోసం గాలింపు మరియు సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పడవ మునిగిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై జిబౌటిలోని ఐఓఎం చీఫ్ ఆఫ్ మిషన్ అలెగ్జాండర్ కోయిసాక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇది హృదయ విదారకమైన ప్రాణ నష్టం. గల్ఫ్ దేశాలకు చేరుకోవాలనే ఆశతో వేలాది మంది వలస జీవులు ప్రయాణించే ఈ మార్గంలో ఉన్న ప్రమాదాలకు ఈ ఘటన అద్దం పడుతోంది" అని ఆయన అన్నారు. ఐఓఎం మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్ట్ ప్రకారం, 2025లోనే ఈ మార్గంలో 900 మందికి పైగా వలసదారులు మరణించడం లేదా గల్లంతవడం గమనార్హం.

# ఎ.ఐ అవకాశాలు.. ఆందోళనలు..



దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

# యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు: పాకిస్థాన్‌కు ఇరాన్ వార్నింగ్



సౌదీ అరేబియా, టర్కీలతో కలిసి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన రక్షణ ఒప్పందం కార్యాచరణలోకి రావడంపై ఇరాన్ తీవ్ర స్వరంతో స్పందించింది. యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే ప్రాంతంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరించింది. ముఖ్యంగా, అమెరికాతో చర్చల విషయంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ఈ కూటమిలో చేరడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం, సౌదీ మౌలిక సదుపాయాలపై హౌతీల క్షిపణి, డ్రోన్ దాడులు పెరగడంతో, ఈ త్రైపాక్షిక ఒప్పందం అక్టోబర్ 5 నుంచి కార్యాచరణ దశలోకి ప్రవేశించింది. సౌదీ అరేబియాకు మద్దతుగా టర్కీ, పాకిస్థాన్ చర్యలు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో, వేలాది మంది పాకిస్థాన్ సైనికులను సౌదీకి పంపవచ్చనే వార్తలపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పందించారు. "మేము కూడా ఈ వార్తను విన్నాం. అది నిజం కాదని ఆశిస్తున్నాం. యెమెన్ విషయంలో ఏ దేశం జోక్యం చేసుకున్నా ప్రాంతంలో అవాంఛనీయ పరిణామాలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, టర్కీ కంటే పాకిస్థాన్‌పైనే ఇరాన్ తన విమర్శలను ఎక్కువగా కేంద్రీకరించింది. టెహ్రాన్, వాషింగ్టన్ మధ్య మధ్యవర్తిగా ఇస్లామాబాద్ పోషిస్తున్న ప్రముఖ పాత్రే ఇందుకు కారణం. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు అహ్మద్ నదేరి మాట్లాడుతూ, "యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో సౌదీ పక్షాన పాకిస్థాన్ చేరడం.. ఆ దేశం ఇకపై మధ్యవర్తిగా కాకుండా, ప్రాంతీయ జోక్యదారుగా మారిందని చూపిస్తోంది" అని సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. మరోవైపు, ఇరాన్‌లోని పలువురు చట్టసభ సభ్యులు ఈ ఒప్పందాన్ని ఓ కాగితపు ఒప్పందంగా కొట్టిపారేశారు. పార్లమెంట్ జాతీయ భద్రత కమిటీ సభ్యుడు ఇబ్రహీం రెజాయి సౌదీని ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శించారు. "ఏళ్ల తరబడి అమెరికాను ఏకపక్షంగా వాడుకున్నా రాని భద్రత, ఇప్పుడు టర్కీ, పాకిస్థాన్‌లతో చేసుకున్న కాగితపు ఒప్పందం వల్ల వస్తుందా? అనేది సౌదీలు తెలుసుకోవాలి. భద్రత కోసం ఇతరులను వేడుకోవాల్సిన దుస్థితి రాకుండా మీ విధానాలను సరిదిద్దుకోండి" అని ఆయన హితవు పలికారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా కూడా ఈ కూటమిని తీవ్రంగా విమర్శిస్తోంది. "యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా సౌదీ యుద్ధంలో టర్కీ, పాకిస్థాన్ చేరాయి" అని తస్నిమ్ న్యూస్ పేర్కొనగా, "ఇది మక్కా కూటమా లేక యెమెన్‌లోని అణగారిన ప్రజలకు వ్యతిరేకంగా ఏర్పడిన కూటమా?" అని నూర్ న్యూస్ ప్రశ్నించింది. ఈ పరిణామం పశ్చిమాసియాలో ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది.

# గాలి నుంచి నీరు!

నీరు. సకల జీవరాశులకు ప్రాణాధారం. అలాంటి నీటి లభ్యత ప్రపంచవ్యాప్తంగా నానాటికీ ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీటికి దేశాలన్నీ కటకటలాడే రోజు ఎంతో దూరంలో లేదని పలు సర్వేలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అత్యంత స్వచ్ఛమైన నీటిని నేరుగా గాలి నుంచే సులువుగా తయారు చేసుకునే టెక్నాలజీని నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ఒమర్ యాగీ అభివృద్ధి చేశారు. భారీ ప్లాంట్లు, పరికరాల అవసరం లేకపోవడం దీని ప్రత్యేకత. ఇందుకోసం కేవలం ఒక షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే యంత్రాన్ని యాగీ రూపొందించారు. ఒక్కో యంత్రం సాయంతో రోజుకు కనీసం 1,000 లీటర్ల నీటిని నేరుగా గాలి నుంచే ఒడిసిపట్టవచ్చు! అంతేకాదు, అత్యంత పొడి వాతావరణంతో కూడిన ఎడారి ప్రాంతాల్లో కూడా ఈ పరిజ్ఞానం భేషుగ్గా పని చేస్తున్నట్టు తేలింది! దీన్ని ప్రపంచపు దాహార్తిని తీర్చగల కీలక పరిణామంగా భావిస్తున్నారు.

రెటిక్యులర్ కెమిస్ట్రీతో...

గాలి నుంచి నీటిని సేకరించడంపై చేసిన పరిశోధనలకు ప్రొఫెసర్ యాగీకి 2025లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కాలిఫోరి?నయాకు చెందిన ఆయన సొంత డీప్‌టెక్ కంపెనీ అటోకో గాలి నుంచి నీటిని సేకరించే టెక్నాలజీపై చాలాకాలంగా పరిశోధనలు చేస్తోంది. ఎడారుల వంటి అత్యంత పొడి వాతావరణంలో కూడా గాలి నుంచి అతి సులువుగా నీటిని తయారు చేయగల పారిశ్రామిక యంత్రాన్ని అటోకో తాజాగా రూపొందించింది. రెటిక్యులర్ కెమిస్ట్రీగా పిలిచే సాంకేతికత సాయంతో ఈ అద్భుతాన్ని సాధించింది. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంఓఎఫ్)లను రూపొందించింది. నానో టెక్నాలజీ సాయంతో రూపొందిన ఈ ఎంఓఎఫ్‌లను ఒకరకంగా నీటిని పీల్చుకునే స్పాంజీలతో పోల్చవచ్చు. కాకపోతే ఇవి అత్యాధునిక అణు స్పాంజీలన్నమాట. గాలిలోని తేమను, కనిపించని వాయువులను ఇవి శోషించుకుంటాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంప్రదాయిక అట్మ?మస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ) ద్వారా గాలి నుంచి నీటిని సేకరించే ప్రక్రియ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడినది. అందులో గాలిలోని తేమను నీటి బిందువులుగా మార్చే శీతలీకరణ స్థాయిని రాబట్టేందుకు సమీప వాతావరణం మొత్తాన్నీ కూలింగ్ ప్రక్రియ సాయంతో చల్లబరచాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆ యంత్రాలు భారీగా విద్యుత్‌ను వాడుకుంటాయి. కానీ ఎంఓఎఫ్‌లకు ఇలాంటివేమీ అవసరముండవు. అధిశోషణంగా పిలిచే సహజ ప్రక్రియ ద్వారా గాలిలోని నీటి అణువులను అవి నేరుగా ఆకర్షిస్తాయి. గాలిని బలవంతంగా చల్లబరిచే అవసరం లేకుండా గాలిలోని నీటి అణువులను ఎంఓఎఫ్‌లు నేరుగా తమకేసి ఆకర్షించుకుంటాయి.



మరోలా చెప్పాలంటే అవి రసాయనిక అయస్కాంతాల్లా పని చేస్తాయి. దాంతో నీటి అణువులు వాటి ఉపరితలాలపైకి వచ్చి అతుక్కుపోతాయి. యాగీ సరికొత్త రెటిక్యులర్ కెమిస్ట్రీ టెక్నాలజీకి మొత్తానికీ ఇదే అత్యంత కీలకం. అలా అతుక్కున్న నీటి అణువులను కొద్దిపాటి వేడి సాయంతో వాటిని ఎప్పుడు కావలిస్తే అప్పుడు కంటైనర్‌లోకి ఒడిసిపట్టుకోవచ్చు. అలా ఎలాంటి కాలుష్యమూ లేని అత్యంత స్వచ్ఛమైన నీరు సమకూరుతుంది. అంతేకాదు, ఈ ప్రక్రియంతా భారీ యంత్రాల బాదరబందీ లేకుండా అత్యంత సులువుగా, సహజంగా జరిగిపోతుంది. పైగా సూర్యుని నుంచి వచ్చే వేడి సాయంతోనే పని పూర్తవుతుంది. కనుక విద్యుత్కేంద్రాలు, భారీ పైపుల వంటివాటి అవసరమే ఉండదు! నీటికొరత ఉన్న ప్రాంతాల్లో షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే ఎంఓఎఫ్ యంత్రం బిగించుకుంటే చాలన్నమాట.

ఎడారి నేలల్లోనూ...

సాంప్రదాయిక పద్ధతుల్లో గాలి నుంచి నీటిని తయారు చేయాలంటే తేమ శాతం కనీసం 45కు మించి ఉండాల్సిందే. లేదంటే అవి చేతులెత్తేస్తాయి. కనుక ఎడారుల వంటి అత్యంత పొడి ప్రదేశాలకు అవి పనికిరావు. కానీ గాల్లో తేమ 20 శాతం కంటే తక్కువగా ఉన్నా యాగీ టెక్నాలజీ భేషుగ్గా పని చేస్తుందని తేలింది. అంటే ఎన్నడూ వర్షమే కురవని, అత్యంత వేడి గాలులతో కూడిన ప్రాంతాల్లో కూడా దాని సాయంతో నీటిని తయారు చేసుకోవచ్చన్నమాట. ఎడారుల్లో గాలిలో నీటి అణువులు చాలా తక్కువగా ఉంటాయి. అటోకో రూపొందించిన ఎంవోఎఫ్‌లు రసాయన అయస్కాంతాలు తేమ 10 శాతం మాత్రమే ఉండే అత్యంత పొడి వాతావరణంలో కూడా నీటి అణువులను తమకేసి ఇట్టే ఆకర్షిస్తాయి.

భారత్‌లోనూ...

భారత్‌లో కూడా గాలి నుంచి నీటి తయారీకి అక్వో అనే దేశీయ కంపెనీ అట్మాస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ)ను తయారు చేసింది. ఇవి అధునాతన సంక్షేపణ పరిజ్ఞానం సాయంతో పని చేస్తాయి. అవి గాలిని లోనికి పీల్చుకుంటాయి. అందులోని దుమ్ము, ధూళి వంటివాటిని తొలగించి శీతలీకరణ స్థాయికి చల్లబరిచి నీటిని సేకరిస్తాయి. దాన్ని కార్బన్ ఫిల్టరేషన్, యూవీ స్టెరిలైజేషన్ వంటి పలు దశల్లో శుభ్రపరిచి వినియోగానికి అనువుగా మారుస్తారు. అక్వో ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని హర్దువా మంగ్రా ప్రాంతంలో 1,500 మంది దాహార్తిని తీరుస్తోంది. హల్దియా రిఫైనరీకి ఈ పద్ధతిలో నీటిని సరఫరా కూడా చేస్తోంది. కాకపోతే ఈ విధానంలో నీటి ఉత్పత్తి ఉష్ణోగ్రత, గాల్లో తేమపై ఆధారపడి ఉంటుందని అక్వో వ్యవస్థాపకుడు, సీఈఓ నవ్‌కరణ్ సింగ్ బగ్గా వివరించారు. ఉ సాక్షి, నేషనల్ డెస్క్

..ఆ నేపథ్యమే ప్రేరణ

ప్రొఫెసర్ యాగీది అత్యంత దయనీయమైన నేపథ్యం. ఆయన జోర్డాన్‌లోని శరణార్థి శిబిరాల్లో పెరిగారు. నీటికి తీవ్ర కటకట అక్కడ అత్యంత సాధారణ దృశ్యం. దాంతో పెరిగి పెద్దవాడయ్యే క్రమంలో యాగీ నిత్యం దాహార్తినే చవిచూస్తూ వచ్చారు. తర్వాతి తరాలు తనలా గొంతెండి అల్లాడకుండా ఏదో చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నానని చెబుతారాయన. ఆ తపనతోనే రసాయన శాస్త్రంలో విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. తన కెరీర్‌ను దానికే అంకితం చేశారు.

ఎన్నెన్ని ఉపయోగాలో...!

యాగీ రూపొందించిన వినూత్న ఎంఓఎఫ్ యంత్రాన్ని ప్రపంచానికి నీటి కొరతను సమూలంగా తీర్చగల వరదాయినిగా చెప్పవచ్చు...దనీటికొరత ఇప్పటికే అతి పెద్ద ప్రపంచ సమస్యల్లో ప్రధానమైనదిగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మంది సురక్షిత తాగునీటి సౌకర్యానికి దూరమైనట్టు ఐరాస చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంఓఎఫ్ యంత్రాలు గేమ్‌చేంజర్లు కాగలవు. ఎందుకంటే గాలిలోని నీటి పరిమాణం ప్రపంచంలోని అన్ని నదుల్లోని నీటి కంటే ఏకంగా ఆరు రెట్ల అధికమని పలు అధ్యయనాలు తేల్చాయి. కనుక గాలి నుంచే నేరుగా నీటిని ఒడిసిపట్టుకోగలిగితే దాహార్తి సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చు. పైగా ఈ పద్ధతి ద్వారా అత్యంత స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుంది. పాతాళాన్ని తాకిన భూగర్భ జలాలపై, వాటర్ ట్యాంకులపై ఆధారపడటం తగ్గిపోతుంది.

# వయసుతో పాటు గుండె లయ తప్పుతోందా?.. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు!

**వయసు పెరిగేకొద్దీ సాధారణమయ్యే గుండె లయ సమస్య 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్'**

**ఈ సమస్య ఉన్నవారిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం 3 నుంచి 5 రెట్లు అధికం**

**గుండె దడ, అలసట, ఆయాసం వంటివి దీని ప్రధాన లక్షణాలు**

**భారత్‌లో సుమారు 79 లక్షల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా**

**లక్షణాలను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం అత్యంత ముఖ్యమంటున్న నిపుణులు**



వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు రావడం సహజం. అయితే, కొన్ని మార్పులను సాధారణమైనవిగా భావించి నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. అలాంటి వాటిలో ముఖ్యమైనది గుండె లయకు సంబంధించిన సమస్య అయిన 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఏఎఫ్‌ఐబీ). ఇది వయసుతో పాటు సర్వసాధారణంగా కనిపించే సమస్య అయినప్పటికీ, దీనిని వృద్ధాప్యంలో ఒక సాధారణ భాగంగా పరిగణించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో గుర్తించకపోతే ఇది స్ట్రోక్ వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది.

ఏమిటీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్?

సాధారణంగా మన గుండె ఒక నిర్దిష్టమైన లయతో కొట్టుకుంటుంది. అయితే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో గుండె పై గదులైన కర్ణికలలో విద్యుత్ సంకేతాలు అస్తవ్యస్తంగా మారిపోతాయి. దీనివల్ల గుండె వేగంగా, అసాధారణ లయతో కొట్టుకోవడం మొదలవుతుంది. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. గణాంకాల ప్రకారం 60 ఏళ్ల వయసు వారిలో సుమారు 3 నుంచి 4 శాతం మందిలో ఈ సమస్య కనిపిస్తే, 80 ఏళ్లు వచ్చేసరికి ఇది 8 శాతానికి పెరుగుతుంది. మన దేశంలో దాదాపు 79 లక్షల మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో జీవిస్తున్నారని ఒక అంచనా.

వయసుతో పాటు ముప్పు ఎందుకు పెరుగుతుంది?

వయసు పైబడటం వల్ల గుండె నిర్మాణంలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. గుండె కండరాలు గట్టిపడటం, కర్ణికలు సాగడం లేదా వాటి పరిమాణం పెరగడం, గుండె కణజాలంలో మచ్చల వంటి ఫైబ్రోసిస్ ఏర్పడటం వంటి కారణాల వల్ల సాధారణ విద్యుత్ సంకేతాలకు అంతరాయం కలుగుతుంది. ఇది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు దారితీస్తుంది.

లక్షణాలు ఎలా ఉంటాయి?

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ లక్షణాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. గుండె దడగా అనిపించడం, తీవ్రమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది (ఆయాసం), నిలకడ లేకపోవడం లేదా కళ్లు తిరగడం వంటివి ప్రధాన లక్షణాలు. అయితే, వృద్ధులలో చాలామంది ఈ లక్షణాలను వయసు వల్ల కలిగే నీరసంగా లేదా ఇతర అనారోగ్య సమస్యలుగా పొరబడే అవకాశం ఉంది.

ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. కొందరిలో ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించకపోవచ్చు. దీనివల్ల సమస్య ఉన్నట్టు తెలియక ప్రమాదం ముదిరిపోతుంది. సాధారణ గుండె లయ ఉన్నవారితో పోలిస్తే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం 3 నుంచి 5 రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**ఇతర ప్రమాద కారకాలు, నివారణ**

వయసుతో పాటు మధుమేహం, దీర్ఘకాలిక అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్), గుండె ధమనుల వ్యాధులు, స్లీప్ అప్నియా (నిద్రలో శ్వాసకు అంతరాయం), అధికంగా మద్యం సేవించడం, ధూమపానం, కొన్నిసార్లు జన్యుపరమైన కారణాలు కూడా ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ముప్పును పెంచుతాయి. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. క్రమం తప్పని వ్యాయామం, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, అతిగా మద్యం సేవించకపోవడం వంటివి చాలా అవసరం.

గుండె లయలో ఏదైనా అసాధారణ మార్పును గమనించినా లేదా పైన చెప్పిన లక్షణాలు తరచుగా కనిపిస్తున్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి. సాధారణంగా ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) పరీక్షతో ఈ సమస్యను నిర్ధారిస్తారు. అవసరమైతే, హోల్టర్ మానిటర్ వంటి అధునాతన పరీక్షలు సిఫారసు చేస్తారు. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌పై అవగాహన పెంచుకోవడం, లక్షణాలను ముందుగా గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన పరిణామాలను నివారించవచ్చు.

# చిగురాశలపై పిడుగుపాటు

సమాజంలో ఉండే అసమానతలకూ, అంతరాలకూ చట్టాల ద్వారా, మధ్యవర్తిత్వంతో సహా ఇతరేతర మార్గాల ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారం సాధించటం రాజ్యం చేయాల్సిన పని. అందుకు రాజ్యాంగం, దాని ద్వారా ఏర్పడే భిన్న వ్యవస్థలు పనిచేస్తుంటాయి. కుటుంబాల్లో తరాల మధ్య తలెత్తే సమస్యలకు కూడా ఆ పరిధిలోనే పరిష్కారాలుంటాయి. ఇతరత్రా సమస్యల మాటేమో గానీ, పెళ్లి విషయంలో మాత్రం అదేం కుదరదంటున్నది గుజరాత్ ప్రభుత్వం. వివాహం గురించి తల్లిదండ్రులకు చెప్పి, వాళ్ల అనుమతి తీసుకోవాలని ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతోంది. ఇందుకోసం 2006 నాటి వివాహ నమోదు చట్టాన్ని సవరించదల్చుకున్నట్టు ప్రకటించింది. పరస్పరం ఇష్టపడి పెళ్లాడాలనుకునే జంటలకు ఇప్పటికే అనేకానేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక అసమానతలు అందులో కొన్ని. ఈ గోదాలోకి తాను కూడా జొరబడి గుజరాత్ సర్కారు ఏం సాధించదల్చుకున్నదో అనూహ్యం. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్ల వయసు నిండినవారు ఓటేయటానికి, పోటీ చేయటానికి అర్హులు. ప్రభుత్వాలను మార్చవచ్చు. జనం ఆమోదం పొంది ఎన్నికైతే ప్రభుత్వంలో భాగమై విధానాలు రూపొందించవచ్చు. కానీ ఆ వయసువారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకోవటానికి వీల్లేదని, అందుకు మరొకరి ఆమోదముద్ర తప్పనిసరని అనటం ఆశ్చర్యకరం. ఇలాంటి తలకిందుల ఆలోచనలు చేయటం గుజరాత్‌తోనే మొదలు కాలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఈ పనే చేశాయి. ఎనిమిదేళ్ల క్రితం కేరళకు చెందిన హదియా అనే యువతి కేసులో... తనకు నచ్చిన జీవితభాగస్వామి ఎవరో నిర్ణయించుకునే స్వేచ్ఛ మైనారిటీ తీరిన ప్రతి ఒక్కరికీ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బంధంలో తల్లిదండ్రులు గానీ, కుల మత పెద్దలు గానీ జోక్యం చేసుకోవడం చెల్లదని చెప్పింది. నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవటం రాజ్యాంగం 21వ అధికరణం ద్వారా ప్రసాదించిన జీవించే హక్కులో భాగమని కూడా తెలిపింది. 2021లో అలహాబాద్ హైకోర్టు, కర్ణాటక హైకోర్టులు సైతం ఈ సంగతినే స్పష్టం చేశాయి. గత వారం గుజరాత్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి వివాహ నమోదు చట్టాన్ని సవరించాలనుకోవటానికి చూపిన కారణాలు హాస్యాస్పదమైనవి. పెళ్లిళ్ల నమోదు నిబంధనల్ని కఠినతరం చేయాలని



వివిధ సామాజిక సంస్థల నాయకుల నుంచి వినతులొచ్చాయట. బాధ్యతాయుతమైన ప్రభుత్వమైతే అది అసాధ్యమని వారికి నచ్చజెప్పాలి. వివాహాల నమోదు చట్టం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుంది. దాన్ని సవరించే హక్కు కూడా ఉంటుంది. కానీ అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. అసలు ఇప్పుడు తీసుకురాదల్చుకున్న సవరణల్లో స్పష్టత లేదు. పెళ్లి గురించి తల్లిదండ్రులకు చెప్పారా లేదా అని అడగటం, వారికి చెప్పాలని నిబంధన విధించటం తప్ప వారు అంగీకరించని పక్షంలో చట్టం ఏం చేస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో చెప్పటం లేదు. పెళ్లి నమోదు చేస్తారా లేదా అన్న విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇది అతి తెలివి. ఏదో రకంగా పెళ్లి సంగతి తల్లిదండ్రుల చెవినబడితే చాలు... ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ పడతారని చేతులు దులుపుకోవటం! ఇలాంటి సందర్భాల్లో మన దేశంలో ఏమవుతున్నదో కనబడుతూనే ఉంది.

తమ కులంవాడు కాదని, 'తక్కువ' కులస్థుడని అనుకున్న మరుక్షణం హంతకులుగా మారు తున్న తల్లిదండ్రులు కోకొల్లలు. కనీసం ఇప్పుడైతే కొంత కాలం గడిచాకనో, బిడ్డ పుట్టాకనో ఆవేశం తగ్గించుకుని అక్కున చేర్చుకుంటున్నవారు అక్కడక్కడ కనబడు తున్నారు. ఈ చట్టం కనీసం అందుకు కూడా అవకాశం ఇవ్వదల్చుకున్నట్టు లేదు. కొన్నేళ్ల క్రితం 'లవ్ జిహాద్' మాట తెగ ప్రచారం చేశారు. ప్రేమ పేరిట మతాంతీకరణ జరుగుతున్నదని భూమ్యాకాశాలు ఏకం చేశారు. 'కేరళ ఫైల్స్' చిత్రం దాని ఆధారంగానే నిర్మించారు. కానీ ఆ వంకన మతాంతర వివాహాలను వివాదాస్పదం చేయటం తప్ప సాధించిందేమీ లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాల కోసం ఏమైనా చెబుతాయి. రాజ్యం అలాంటి అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉన్న సమస్యల్ని పెంచకూడదు. తానే సమస్యగా మారకూడదు.

## నల్లగొండ మార్కెట్ కమిటీ నూతనంగా నియమితులైన బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి కి సన్మానం. అభినందనలు.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** నల్గొండ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన ముషంపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి హేమలత వెంకట్ రెడ్డితో పాటు పలువు పాలకవర్గ సభ్యులను తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందించి, సన్మానించారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ చలో సెక్రటేరియట్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్11(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,రిటైర్డ్ ఎంప్లాయిస్ కు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, చలో సెక్రటేరియట్ పోస్టర్ ను శ్రీధర్ల ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. హనుమకొండ పిఆర్టియు భవన్లో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి గఫార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ల ధర్మేంద్ర మాట్లాడుతూ మార్చి 2024 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించాలని ఎన్నిసార్లు ధర్నాలు చేసిన, వినతి పత్రాలు సమర్పించిన స్పందించకపోవడం వల్ల దాదాపు 63 ఏళ్ల వయసులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు, దాచుకున్న డబ్బులు జిఐఎస్, జిపిఎఫ్, అలవెన్సెస్, ప్రభుత్వం ఇవ్వవలసిన గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 13న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం చలో సెక్రటేరియట్ సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మేకిరి దామోదర్, పెద్ది ఆంజనేయులు సంజీవరెడ్డి,సారయ్య, గణపతి, సాంబా రెడ్డి ,పి.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అనంతపద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు



**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఆదివారం రోజున అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం నుండి స్వామివారిని పల్లకి సేవలో అల్లంపల్లి పద్మనాభ స్వామి ఆలయానికి ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు.

**ప్రత్యేక పూజలు ఆచారాలతో....**

ఈ సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రామయ్యగూడలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి కట్ట వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేశారు.

**కృతజ్ఞతలు తెలిపిన మాజీ వైస్ చైర్మన్**

ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన స్థానిక కౌన్సిలర్లు ఆర్. జగదీశ్వరి, ఎం. రమ్య జ్యోతి, కాకి విజయలక్ష్మిలతో పాటు స్థానిక నాయకులకు, పుర ప్రముఖులకు మరియు భక్తులందరికీ వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

అర్హులైన పేదలకు గూడు కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

జిల్లేడు చౌదరిగుడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్.




**జిల్లేడు చౌదరి గూడెం, ( లోకల్ గైడ్ ):** పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లేడు చౌదరి గూడెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడ మండలం వాచ్యా తండాలో శివ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో తోడ్పాటునందిస్తోందన్నారు. పేదల ఆత్మగౌరవానికి, కుటుంబ భద్రతకు సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లను మంజూరు చేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భరోసాగా నిలవాలని ఆకాంక్షించారు. నూతన గృహంలో శివ దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, సర్పంచ్ నీలయ్య, సత్యం, బంధ్యయ్య, కుమార్, వైస్ చైర్మన్ గోబ్ర్య నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు జక్కని రవికుమార్, మల్లేష్, ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సత్యం రెడ్డి, మాజీ సర్పంచులు బాలరాజ్, సలీం, యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనరసింహ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనిగారి నర్సిములు, పాపయ్య, రాజేష్, భూమగళ్ల శ్రీను, మంగ్యా నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఈసి రాజీనామా చేయాలని ఢిల్లీ వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు టిపిసిసి నాయకులు ఎమ్మెల్యేలు ఆదివారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఢిల్లీ బయలుదేరిన వారిలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సహచర ఎమ్మెల్యేలతో కలిసి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా తరలివెళ్లారు.రాజ్యాంగ హక్కును హరిస్తున్న సిఇసి నిరంకుశ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# తల్లిదండ్రుల కష్టాల మధ్య స్వర్ణ విజయం.. కారేపల్లి అఖిల్ ఖాన్‌కు గోల్డ్ మెడల్!

తండ్రికి రోడ్డు ప్రమాదం.. తల్లికి కిడ్నీ వ్యాధి.. అయినా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్న యువకుడు



యువతకు ఆదర్శంగా అఖిల్ ఖాన్

**కారేపల్లి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** కుటుంబంలో కష్టాలు వెంటాడుతున్నా.. తల్లిదండ్రుల అనారోగ్య సమస్యలు ఆందోళన కలిగిస్తున్నా.. ఆ యువకుడు మాత్రం తన లక్ష్యాన్ని మరువలేదు. ఒకవైపు తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ, మరోవైపు చెల్లెలి బాధ్యతలను చూసుకుంటూ చదువులో అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమించి బీఎస్సీ ఆప్టోమెట్రీలో గోల్డ్ మెడల్ సాధించి కారేపల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు మహమ్మద్ అఖీల్ ఉల్లా ఖాన్. కారేపల్లికి చెందిన మహమ్మద్ అఖీల్ ఉల్లా ఖాన్ రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో బీఎస్సీ ఆప్టోమెట్రీ విద్యను అభ్యసించారు. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడకు అనుబంధంగా ఉన్న ఈ కళాశాలలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆప్టోమెట్రీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. చిన్నతనం నుంచే చదువుల్లో చురుకుగా ఉండే అఖీల్ ఖాన్ కళాశాలలో ఉచిత సీటు సాధించి, తన గ్రాడ్యుయేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

**కష్టాలెన్నున్నా.. లక్ష్యం వైపు అడుగులు!**

అఖీల్ ఖాన్ విజయానికి వెనుక ఎన్నో కష్టాలు దాగి ఉన్నాయి. కుమారుడి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న తండ్రి మహమ్మద్ ఖలీల్ ఉల్లా ఖాన్ తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మరోవైపు తల్లి రషీదా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. కుటుంబంలో ఒకవైపు తండ్రి ఆరోగ్య సమస్యలు, మరోవైపు తల్లి అనారోగ్యం.. ఇలా ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అఖీల్ ఖాన్ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. తల్లిదండ్రులకు అండగా ఉంటూ, చెల్లెలు రీషా బాధ్యతలను చూసుకుంటూనే తన చదువును కొనసాగించారు. కుటుంబ పరిస్థితులు తన భవిష్యత్తుకు అడ్డంకిగా మారకుండా పట్టుదలతో విద్యను అభ్యసించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం ఆయన కృషికి నిదర్శనంగా నిలిచింది.

కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, లక్ష్యంపై దృష్టి సారిస్తే విజయాన్ని సాధించవచ్చని అఖీల్ ఖాన్ నిరూపించారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే విద్యలో రాణించి స్వర్ణ పతకాన్ని సాధించడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఆప్టోమెట్రీలో నిపుణుడిగా ఎదిగి కంటి ఆరోగ్య సంరక్షణ రంగంలో సమాజానికి సేవలందించాలన్న ఆకాంక్ష ఆయనలో ఉండటం విశేషం.

**కుమారుడి విజయంపై తల్లిదండ్రుల ఆనందం**

తమ కుటుంబం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలోనూ కుమారుడు చదువులో రాణించి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తల్లిదండ్రులు మహమ్మద్ ఖలీల్ ఉల్లా ఖాన్, రషీదా ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమారుడు భవిష్యత్తులో కంటి వైద్య నిపుణుడిగా ఎదిగి సమాజానికి గొప్ప సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ కష్టాలను అధిగమించి, బాధ్యతలను మోస్తూనే విద్యలో స్వర్ణ పతకాన్ని సాధించిన అఖీల్ ఖాన్ విజయం కారేపల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఆయన సాధించిన ఈ ఘనత పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఎన్ని అడ్డంకులనైనా అధిగమించవచ్చని చాటిచెబుతోంది.

## ఐద్వా ఆధ్వర్యంలో మణిక్యారంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

ఐద్వా జిల్లా నాయకురాలు కొండబోయిన ఉమావతి నేతృత్వంలో రెండో రోజు వేడుకలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ మహిళలు




**సింగరేణి, అక్టోబర్ 11 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను సింగరేణి మండలం మణిక్యారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు కొండబోయిన ఉమావతి ఆధ్వర్యంలో బతుకమ్మ రెండో రోజు




వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూల పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు.. మహిళల సందడి!వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బతుకమ్మలను ఒకచోట చేర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల ఆటపాటలు, కోలాహలంతో మణిక్యారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**మహిళల ఐక్యతకు ప్రతీక బతుకమ్మ**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కాపాడుకుంటూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు కొండబోయిన ఉమావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించే ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మణిక్యారం గ్రామంలో బతుకమ్మ రెండో రోజు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## హైకోర్టు ఆదేశాలను అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం

-కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలుకు సిద్ధమవుతున్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య




**(లోకల్ గైడ్ న్యూస్):హైదరాబాద్, అక్టోబర్ 10:** రాష్ట్ర ప్రభుత్వం పై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు వేయడానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, పిటీషనర్ మామిడి సోమయ్య సిద్ధమవుతున్నారు. మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన కీలక ఉత్తర్వుల గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడం పై పిటీషనర్ మామిడి సోమయ్య తీవ్ర ఆవేదన చెందుతూ, ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను, ఆదేశాలను నిర్ణీత కాలంలోగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానికి ఉంటుంది. ఒకవేళ ఆ నిబంధనలను పాటించకపోతే, దానిని న్యాయవ్యవస్థను ధిక్కరించినట్లు భావిస్తూ 'కోర్టు ధిక్కరణ చట్టం1971 కింద తగిన చర్యల కోసం బాధితులు కోర్టును ఆశ్రయించవచ్చు. అయితే రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. కేసును విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ కు అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)లలో ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆగస్టు మూడో తేదీన హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఆరు వారాల్లో గా అమలు చేయాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాల అమలు గడువు ముగిసినా ఆదేశాలను అమలు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో పిటీషనర్ మామిడి సోమయ్య తిరిగి హైకోర్టు ను ఆశ్రయించి రాష్ట్ర ప్రభుత్వం పై కోర్టు ధిక్కరణ కేసు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇటీవలి కాలంలో వివిధ ప్రభుత్వ విభాగాలు న్యాయస్థానాల ఆదేశాలను నిర్లక్ష్యం చేయడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే, తమకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, బాధ్యులైన ఉన్నతాధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేసేందుకు పిటిషనర్ మామిడి సోమయ్య తరఫు న్యాయవాదులు ముసాయిదా సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ పిటిషన్ హైకోర్టులో దాఖలు కానుంది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గానూ సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల డీపీఆర్వోలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చనున్నారు. ఈ ధిక్కరణ కేసు ద్వారానైనా ప్రభుత్వంలో కదలిక వచ్చి హైకోర్టు ఆర్డర్ అమలు అవుతుందా? లేక కోర్టు ధిక్కరణ కింద శిక్షను అనుభవిస్తారా?అనేది వేచి చూడాలి.

## రష్యా- ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం.. 'ఇంధన కాల్పుల విరమణ' ప్రకటించిన ట్రంప్!



రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను నిలిపివేసేలా 'ఇంధన కాల్పుల విరమణ' ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఇరు పక్షాలు దీనిని ఉల్లంఘించకూడదని ఆయన ఆదివారం (అక్టోబర్ 11) తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను నిలిపివేసేలా 'ఇంధన కాల్పుల విరమణ' ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఇరు పక్షాలు దీనిని ఉల్లంఘించకూడదని ఆయన ఆదివారం (అక్టోబర్ 11) తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ప్రకటనపై రష్యా, ఉక్రెయిన్ ప్రభుత్వాల నుంచి స్వతంత్ర ధ్రువీకరణ రాలేదు. ఒప్పందానికి సంబంధించిన నిబంధనలు, అమలు విధానం కూడా స్పష్టంగా వెల్లడికాలేదు.

జెలెన్‌స్కీ నాయకత్వంపై ట్రంప్ విమర్శలు

ఈ ప్రకటనకు ముందు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీపై ట్రంప్ విమర్శలు చేశారు. రష్యాతో యుద్ధాన్ని ముగించేందుకు జెలెన్‌స్కీ తగినంతగా కృషి చేయడం లేదని ఆరోపిస్తూ, ఉక్రెయిన్ కొత్త నాయకుడిని ఎన్నుకోవాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై ఉక్రెయిన్ జరుపుతున్న దాడులు ఇంధన ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని కూడా ట్రంప్ పేర్కొన్నారు.

60 రోజుల కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ షరతు!

ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జెలెన్‌స్కీ.. తమ దేశ నాయకుడిని ఎన్నుకునే హక్కు ఉక్రెయిన్ ప్రజలకే ఉందని స్పష్టం చేశారు. ఎన్నికలు నిర్వహించాలని అమెరికా కోరుకుంటే, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను 60 రోజుల పాటు పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించేలా ఒప్పించాలని సూచించారు. అలా జరిగితే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం యుద్ధ పరిస్థితులు, అమల్లో ఉన్న మార్షల్ లా కారణంగా ఉక్రెయిన్‌లో ఎన్నికలు నిర్వహించడంపై పరిమితులు ఉన్నాయి.

దాడులు ఆపేందుకు పరస్పర హామీ..!

ఉక్రెయిన్ ఇంధన మౌలిక సదుపాయాలపై రష్యా దాడులు నిలిపివేస్తే, తమ దేశం కూడా రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులను ఆపేందుకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీ వెల్లడించారు. ఉద్రిక్తతలు తగ్గాలంటే ఇరుపక్షాలూ చర్యలు తీసుకోవాలని, దీనికి పటిష్టమైన హామీలు అవసరమని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటించిన ఇంధన కాల్పుల విరమణ నిజంగా అమల్లోకి వచ్చిందా? ఇరు దేశాలు దాన్ని ఎంతవరకు పాటిస్తాయి? అనే అంశాలపై ఇప్పుడు అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. ఈ పరిణామం యుద్ధం తగ్గుముఖం పట్టేందుకు దోహదపడుతుందా అన్నది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499